www.peoplesnews.online

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 145 గురువారం, ఫిబ్రవరి 19, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad






## దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నిక

**● తెలంగాణలో కేఆర్ సురేశ్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీల స్థానాలు ఖాళీ ● మార్చి 16న ఎన్నికల నిర్వహణకు ఇసి రంగం సిద్ధం**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 18 :** దేశవ్యాప్తంగా 37 రాజ్యసభస్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఖాళీ కాబోతున్న రాజ్య సభ సీట్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం పది రాష్ట్రా ల్లో సుమారు 37 రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నా యి. ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నది. మిగతా2లో...

## పట్టణాభివృద్ధిలో తెలంగాణ
# దేశానికే ఆదర్శం

**● గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం ● నెట్ జీరో స్టేట్ గా తెలంగాణ... ● అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన ● ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి**



**ముంబయి,ఫిబ్రవరి 18 :** గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తున్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణ మైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్యం÷-ర అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ, నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి ఐఐటి,ఐఐటెం,ఐఐఎస్‌సి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, మిగతా2లో...

# విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

**● ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించిన రాష్ట్రపతి ● ముర్ముతో పాటు పాల్గొన్న గవర్నర్, సిఎం, డిప్యూటి సిఎం**



**విశాఖపట్నం,ఫిబ్రవరి 18 :** దేశ తీర ప్రాంత ప్రయోజనాలు కాపాడటంలో నేవీది కీలకపాత్ర అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. సముద్ర వాణిజ్య ంలో సైతం నేవీ సుస్థిరత తీసుకొచ్చిందని పేర్కొన్నారు. విశాఖపట్నం తీరం వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ముతోపాటు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దు ల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొ ని.. ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన

మిగతా2లో...

## దళిత నాయకుడు బాల్క అరెస్టు దుర్మార్గం

**- కాంగ్రెస్ అక్రమాలను ఎదరించినందుకు అరెస్టా**
**- మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు**



**హైదరాబాద్,ఫిబ్రవరి 18 :** క్యాతనపల్లిలో కాంగ్రెస్ అప్రజాస్వామిక, అహంకార చర్యల ను అడ్డుకున్నందుకు మాజీ శాసన సభ్యులు, దళిత నాయకుడు బాల్క సుమన్‌ను అరెస్టు చేసి మిగతా2లో...




## డాలర్ డ్రీమ్స్ కాలనీలో భారీగా
# డాలర్స్..?
## టౌన్ ప్లానింగ్ అధికారులకు భారీగా ముడుపులు..!

వివరాలు 5లో



## ఎఐ సమ్మిట్ కోసం భారత్‌కు సుందర్ పిచాయ్

**ప్రధాని మోడీతో భేటీ అయినట్లు వెల్లడి**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 18 :** సాంకేతిక ప్రపంచంలో భారత్ తన ముద్ర వేస్తోంది. ఇందులో భాగం గా.. గూగుల్, ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ బుధవారం న్యూఢిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ప్రధాని మోదీ-సుందర్ పిచాయ్ మధ్య జరిగిన ఈ సమావేశం ప్రధానంగా కృత్రిమ మేధ, డిజిటల్ మౌలిక సదుపాయాల

మిగతా2లో...

## ఇటుక బట్టీ వలన ..
# స్వచ్ఛమైన గాలి కరువు.!

**మౌనం వహిస్తున్న అధికారులు. !**

**ప్రజల కోసం పని చేయాలా..? అక్రమార్కులకు అండగా నిలవాలా.!**



స్వచ్ఛమైన గాలిని పీల్చుకునేందుకు కూడా స్థానికులు భయపడు తున్న ఘటన.. కొందరు స్వార్థపరులు డబ్బులు సంపాదనే లక్ష్యంగా కాలుష్యం వెదజల్లే ఇటుక బట్టీలను నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాల పాలిట యమపాషాలుగా మారారు. ఇదంతా దుండిగల్ రెవెన్యూ పరిధిలోని కోతి నారు చెరువు చుట్టూ కొనసాగుతున్న తతంగం. వ్యవసాయం కోసం పేదలకు కేటాయించిన అసైన్డ్ భూముల్లోనే ఇటుక బట్టీలు నడుస్తుండటం ప్రజల ప్రాణాలు మీదికి వస్తుంది. చెరువు పరిసరాల్లో ఎక్కడ చూసినా పొగ ఎర్రటి ధూళి, కాలుష్య వాసనలతో జీవనం దుర్భరంగా మారిందని స్థానికులు వాపోతున్నారు.

కుత్బుల్లాపూర్ : ఫిబ్రవరి 18 (పీపుల్స్ న్యూస్) 4లో

## రంజాన్ మత సామరస్యానికి ప్రతీక

**- శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,18 :** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ మైన సందర్భంగా తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమ ణులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు ఆచరించే ఉపవాస దీక్షలు, ప్రార్థనలు ఆధ్యాత్మి కతను పెంపొందించడంతో పాటు క్రమ శిక్షణను పెంచుతాయ న్నారు. లౌకిక వాదం, మత సామరస్య పరిర క్షణలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని సీఎం అన్నారు. ముస్లీం సోదరులు రంజాన్ మాసం సంతోషంగా జరుపుకొని, అల్లా దీవెనలు పొందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## ధరణి దోపిడిపై
# ఉక్కుపాదం

**తీగలాగితే డొంక కదిలినట్లుగా ధరణి వ్యవహారం**

**అక్రమాలపై కఠిన చర్యలు తప్పవు**

**కోడ్ ఆడిట్‌కు ఆదేశాలు**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్,ఫిబ్రవరి 18 :** తీగ లాగితే డొంక కదిలినట్లుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించవలసిన వ్యవస్థనే ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన సంఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించగా దిగ్భ్రాం÷-రతి కరమైన అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఇది సాధారణ సాంకేతిక లోపం కాదని వ్యవస్థాగతంగా సృష్టించిన లోపాల ఫలితమని స్పష్టం చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో ఉన్నతస్థాయి కమిటీతో బుధవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు ధరణి పోర్టల్ సెక్యూరిటీ ఆడిట్ చేసిన సమయంలో గుర్తించిన లోపాలను సరిదిద్దకుండానే అంతా సవ్యంగానే ఉన్నట్లుగా నివేదిక ఇచ్చారని అలాగే మానవ ప్రమేయంతో తప్పులు చేసే విధంగా పోర్టల్ ను రూపొందించారని , భూముల లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పదంగా ఉన్న భూముల సమాచారం లభించకుండా లాగిన్‌లు డిలిట్ మిగతా2లో...

# ధరణి దోపిడిపై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

చేశారని, అత్యంత రహస్యంగా ఉండవలసిన లాగిన్ వివరాలు లేకుండా పోయాయని ఉన్నత స్థాయి కమిటీ విచారణలో ప్రాధమికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన భూలావాదేవీల సమాచారం లభించకుండా చేశారని ,ఫోరెన్సిక్ ఆడిట్‌లో కోడ్ ఆడిట్ నిర్వహించలేదన్న విషయం బహిర్గతమైందని, ఈ నేపథ్యంలో తక్షణమే ధరణి పోర్టల్ పై కోడ్ ఆడిట్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ధరణి పోర్టల్ నిర్వహణా బాధ్యతను టెర్రాసిస్ అనే విదేశీ సంస్థకు అప్పగించడం వల్లే సమస్యలు ఎదురవుతున్నాయని గుర్తించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి సూచనల మేరకు ధరణి లోపాలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వానికి రావలసిన స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తా మని, తప్పుచేసినవారు ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రభుత్వానికి రావలసిన ప్రతిపైసాను వసూలు చేస్తామన్నారు. దీనిపై ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో అలాంటి పొరపాట్లు జరగకుండా ఏ చిన్న లోపానికి తావులేకుండా అధికారుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా ప్రజలకు ఫ్రెండ్లీగా ఉండేలా భూభారతి పోర్టల్ ను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజల భూముల విషయంలో ఎటువంటి రాజీ పడబోమని, ధరణి పేరుతో జరిగిన ప్రతి అక్రమాన్ని వెలికితీస్తామని, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో నిర్వహించిన విధంగానే మిగిలిన జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ , సిఎం ఆర్ వో మందా మకరంద్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంత్, ఉన్నత స్థాయి కమిటీ సభ్యులు స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ డిఐజి సుభాష్, ఎస్‌బి ఎస్‌పీ సింధు శర్మ, సైబర్‌క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, హోంశాఖ సలహాదారు పి. శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం , సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు మన దేశంలో ఉన్నాయన్నారు. అయితే, ఈ టెక్ పురోగతిలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలు కోల్పోయినట్లు అభిప్రాయపడ్డారు. కోవిడ్ అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయని అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్ ఉత్పాదక వనరులే అసలైన కరెన్సీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధికి తెలంగాణను క్యూర్,ప్యూర్, రేర్ జోన్‌లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా ప్రకటించగా, 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతాన్ని ప్యూర్ జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశించినట్లు చెప్పారు. ఈ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి చైనా ప్లస్ 1 కు ప్రత్యామ్నాయంగా తెలంగాణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ తయారీ వృద్ధి గ్రీన్ ఎనర్జీ ఆధారంగా సాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ విద్యుత్ వినియోగంపై ముఖ్యమంత్రి గణాంకాలను వెల్లడించారు. హైదరాబాద్ మెట్రోను ప్రస్తుత 71 కి.మీ. నుంచి 200 కి.మీ. పైగా విస్తరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పరిశ్రమలను కోర్ అర్బన్ ప్రాంతం నుంచి పెరి అర్బన్ జోన్‌లకు తరలిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా మూసీ నది పునరుద్ధరణ, సరస్సులు, చెరువుల సంరక్షణ, వాటర్ గ్రిడ్, వనరుల నిర్వహణ ప్రణాళికలను ముఖ్యమంత్రి వివరించారు. హైడ్రా రూపంలో పర్యావరణ రక్షణకు ప్రత్యేక పోలీసు దళాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో వాతావరణ ప్రమాదాలను తగ్గించి నగరాన్ని సురక్షితమైన, వేగంగా అభివృద్ధి చెందే నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. తెలంగాణను మొత్తం దేశానికి ఆదర్శంగా నిలబెట్టడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

**హైదరాబాద్,ఫిబ్రవరి 18:** రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడబోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, రోడ్డు రవాణా, నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయిస్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల బ్జడెట్ సమావేశాలు జరిగాయి. సమావేశాల్లో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారు ద్దీన్ లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రీ బ్జడెట్ సమావేశాలు నిర్వహించారు. మంత్రి అజారుద్దీన్ తో కలిసి మైనార్టీ సంక్షేమ శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఆలోచించి, నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బ్జడెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. సంక్షేమ శాఖకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు ఎంత తొందరగా పంపితే అంత తొందరగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మత్తులు వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్ని వర్గాల విద్యార్థులు ఉమ్మడి కుటుంబం లా కలిసిపోవడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ కు బయోమెట్రిక్ విధానం లేకపోతే వెంటనే అమలులోకి తీసుకు రావాలని వాటిని కంట్రోల్ రూమ్ కు అను సంధానం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ బిల్డింగ్ ల పైన సోలార్ పవర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో సమావేశమై ఏర్పాటు చేసుకోవాలని కరెంటు భారం లేకుండా చేసుకోవడమే కాదు, సోలార్ ద్వారా ఆదాయం సృష్టించుకోవచ్చని తెలిపారు. వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం కొత్త మెనూ అమల్లోకి తీసుకు వచ్చాం, వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం వి నేపథ్యంలో జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు వసతి గృహాలను సందర్శించి అన్ని విషయాలను పరిశీలించాలని వీలైతే ఒక రోజు రాత్రి అక్కడే బస చేయాలని గతంలోనే ఆదేశించాం, ఆ ప్రక్రియ ఎంత మేరకు కొనసాగుతుందో సెక్రటరీలు ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా పర్యవేక్షణ జరపాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వసతి గృహాల అద్దెలను క్లియర్ చేస్తున్నామని తెలిపారు. హాస్టల్ బిల్డింగుల మరమ్మతు బిల్లులు ఉంటే వెంటనే పంపాలని వెనువెంటనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వరి సాగు పెద్ద ఎత్తున చేయడం, బాయిల్డ్ రైస్ ను తమిళనాడు వంటి రాష్ట్రాలు కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం నేపథ్యంలో భవిష్యత్తులో రాష్ట్ర రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్న నేపథ్యంలో పంట మార్పిడికి అవకాశాలను పరిశీలించాలని నీటిపారుదల శాఖ సమావేశంలో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సూచించారు. వరి స్థానంలో పామ్ ఆయిల్, పప్పు ధాన్యాలు సాగు చేస్తూ, పంట నిలువల స్టోరీ ఈ సామర్థ్యాన్ని రాష్ట్రంలో పెంచాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రభుత్వం బీసీలకు బ్జడెట్‌లో ప్రాధాన్యత కల్పిస్తుంది.

# 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్య సాధనలో కీలకంగా లైఫ్ సైన్సెస్

**దేశ జీడీపీలో మన వాటాను 10 శాతానికి పెంచేందుకే**

**తెలంగాణ రైజింగ్ 2047'కు శ్రీకారం**

**బయో ఏషియా 2026 ముగింపు వేడుకలో మంత్రి శ్రీధర్ బాబు**




**హైదరాబాద్,ఫిబ్రవరి 18:** తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ పవర్‌హౌస్‌గా మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కేవలం రెండేళ్లలోనే రూ. 73,360 కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, లక్ష ఉద్యోగాలను సృష్టించామని వివరించారు. బుధవారం హైటెక్స్ లో 'బయో ఏషియా 2026' సదస్సులో భాగంగా 'తెలంగాణ రైజింగ్ 2047: బిల్డింగ్ ఏ వరల్డ్ క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకో సిస్టం' పేరిట నిర్వహించిన ముగింపు వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతోనే ప్రజలు, నిపుణుల భాగస్వా మ్యంతో 'తెలంగాణ రైజింగ్ 2047'కు శ్రీకారం చుట్టామన్నారు. 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషించేలా లైఫ్ సైన్సెస్ రంగం ఎకో సిస్టంను మరింత బలోపేతం చేసేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే.... తెలంగాణ నెక్స్ట్ - జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ తెలంగాణ లైఫ్ సైన్సెస్ స్కూల్, 1బయో ఇంక్యూబేటర్, జీనోమ్ వ్యాలీ విస్తరణ, ఫార్మా విలేజెస్, తెలంగాణ లైఫ్ సైన్సెస్‌ను మరింత బలోపేతం చేసేందుకుప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ భాగస్వామ్యం, నైపుణ్యం కలిగిన మానవ వనరుల తయారీకి శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2,000కు పైగా లైఫ్ సైన్సెస్ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, జాతీయ ఫార్మా ఉత్పత్తుల్లో మూడో వంతు, ఎగుమతుల్లో అయిదో వంతు వాటా తెలంగాణదే కావడం మనకు గర్వకారణమన్నారు. ఈ ఏడాది సదస్సులో సనోఫీ, ఒపెల్లా , వ్యాక్సిండో యానిమల్ హెల్త్, ట్రెడెన్స్, ఆర్‌ఎక్స్ ప్రొపె÷-లలెంట్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు ముందుకొచ్చాయన్నారు. బ్రిటన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, జపాన్, యూకే తదితర దేశాల నిపుణులతో లైఫ్ సైన్సెస్ రంగంలో రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లు, అనుసరించాల్సిన వ్యూహాలపై నిర్వహించిన ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశాలు తెలంగాణ బ్రాండ్ ను మరింత విశ్వవ్యాప్తం అయ్యేందుకు దోహదం చేస్తాయన్నారు. 'బయో ఎకానమీ' రంగంలో మూడో అతిపెద్ద శక్తిగా ఎదగడానికి భారత్ కు ఉన్న అవకాశాలు, తెలంగాణ పాత్రపై చర్చించి... ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసేందుకు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌తో కలిసి ప్రత్యేక చర్చా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈసారి ఫార్చ్యూన్ 500 కంపెనీల ప్రతినిధులతో పాటు దేశ విదేశాల నుంచి మొత్తం 4,394 మంది ప్రతినిధులు హాజరయ్యారన్నారు. కొత్త పెట్టుబడులు, భాగస్వామ్యాల కోసం 4వేలకు పైగా అత్యున్నత స్థాయి బిజినెస్ టూ బిజినెస్ సమావేశాలకు ఈ ఏడాది సదస్సు వేదికగా నిలిచిందన్నారు. లైఫ్ సైన్సెస్ రంగాన్ని తమ ప్రభుత్వం కేవలం వ్యాపారంగా మాత్రమే చూడటం లేదని, ఒక సామాజిక బాధ్యతగా చూస్తున్నామన్నారు. అన్ని రకాలుగా పారిశ్రామికాభివృద్ధికి అనుకూలంగా ఉన్న రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి రైజింగ్ తెలంగాణలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

# దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సంఘం షెడ్యూల్ వివరాలను విడుదల చేసింది.తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్ రెడ్డి, డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఏప్రిల్ 9వ తేదీన ఆ ఇద్దరి పదవీకాలం ముగియనున్నది. ఇక మహారాష్ట్ర నుంచి అత్యధికంగా ఏడు మంది రాజ్యసభ ఎంపీలు తమ పదవీ కాలాన్ని ఏప్రిల్ 2వ తేదీన పూర్తి చేసుకోనున్నారు. దీంతో ఆ రాష్ట్రానికి చెందిన ఆ ఏడు స్థానాలకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. ఒడిశాలో నలుగురు , తమిళనాడులో ఆరుగురు, బెంగాల్‌లో అయిదుగురు, అస్సాంలో ముగ్గురు , బీహార్‌లో అయిదుగురు, చత్తీస్‌ఘడ్, హర్యానాల్లో ఇద్దరేసి, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకరి సీటు కోసం ఎన్నికలు నిర్వహించనున్నారు. 37 మంది రాజ్యసభ సభ్యులు ఏప్రిల్‌లో రిటైర్ కానున్నారని, వారి స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఎన్నికల షెడ్యూల్‌కు చెందిన నోటిఫికేషన్ ఫిబ్రవరి 26వ తేదీన రిలీజ్ చేయనున్నారు. మార్చి 5 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. మార్చి 9వ వరకు దరఖాస్తులు విత్‌డ్రా చేసుకోవచ్చు. 16వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు ఓటింగ్ జరుగుతుంది. ఆ రోజే సాయంత్రం 6 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుంది.

# విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

(మొదటి పేజీ తరువాయి)

45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధనా నౌకలు 9 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నారు. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కొనసాగుతోంది. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేరుగా వీక్షించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. ఐఎన్‌ఎస్ సుమేధ నౌకపై రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం ప్రయాణిం చారు. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ.. తదితర దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు 7 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నాయి.

# ఎఐ సమ్మిట్ కోసం భారత్‌కు సుందర్ పిచాయ్

(మొదటి పేజీ తరువాయి)

చుట్టూ సాగినట్లు సమాచారం. భారత్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'ఇండియా ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో పాల్గొనేందుకు ఆయన భారత్‌కు చేరుకున్నారు. సుందర్ పిచాయ్ ఈ శిఖరాగ్ర సమావేశంలో 20న కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ సందర్భంగా సుందర్ పిచాయ్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ కోసం భారత దేశానికి తిరిగి రావడం ఆనందంగా ఉంది. ఎప్పటిలాగే చాలా మంది మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నారు' అంటూ రాసుకొచ్చారు. ఈ సదస్సులో 110కి పైగా దేశాలు, 30 అంతర్జాతీయ సంస్థలు పాల్గొంటున్నాయి.

# ప్రారంభమైన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు కలిసి ఆలపించగా మైదానమంతా రాష్ట్ర స్ఫూర్తితో మారుమోగింది. పోలీస్ లాంఛనాల మధ్య డీజీపీ గన్ ఫైర్ చేసి, గాలిలోకి బెలూన్లు ఎగురవేసి పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డీజీపీ డీజీపీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా కార్యక్రమానికి హాజరైన వారందరినీ అభినందించారు. ఇటీవల రాష్ట్రంలో గ్లోబల్ సమ్మిట్, అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల బందోబస్తు మరియు సమ్మక్క-సారక్క జాతర వంటి కీలక బాధ్యతలను పోలీసులు అత్యంత నిబద్ధతతో నిర్వహించారని కొనియాడారు. పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. పోలీసులు వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. క్రీడలు మనలోని నాయకత్వ లక్షణాలను తట్టి లేపడం తో పాటు టీమ్ స్పిరిట్, ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పాల్గొనే వారు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పథకాలు సాధించడం కంటే కూడా మంచి స్నేహితులను సాధించడం గొప్ప అన్నారు. మహిళా పోలీసుల ప్రాతినిధ్యం ప్రతి విభాగంలోనూ పెరగాలని, ప్రతిభతో పాటు నాయకత్వ లక్షణాలను చాటుకోవాలని సూచించారు. గెలుపోటముల కంటే క్రీడాస్ఫూర్తి, ఐక్యత మరియు పరస్పర గౌరవం ముఖ్యమని, ఇదే స్ఫూర్తిని వృత్తిలోనూ ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.

# దళిత నాయకుడు బాల్క అరెస్టు దుర్మార్గం

(మొదటి పేజీ తరువాయి)

నిర్బంధించడాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. క్యాతన్ పల్లిలో బీఆర్ఎస్ పార్టీకి పూర్తి మెజారిటీ వచ్చినా కూడా కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని పరిహసించిన తీరు చూసి యావత్ తెలంగాణ అసహ్యించుకుంటున్నదని అన్నారు. అధికార బలం, పోలీసు బలం, ధన బలంతో చట్టాలను తుంగలో తొక్కడం కాంగ్రెస్ అరాచక వైఖరికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. రాష్ట్రమంతా కాంగ్రెస్ మార్కు గూండాగిరి రాజ్యమేలుతున్నది. మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ మురుగు రాజకీయాల వాసన కమ్ముకున్నది. హంగ్ వచ్చిన చోటల్లా ప్రతిపక్ష నాయకులను సంత భేరం చేస్తూ, కిడ్నాపులకు తెగబడుతూ ప్రజా తీర్పును కాలరాస్తున్న తీరుకు నిదర్శనాలు ఎన్నోనని అన్నారు. జనగాంలో దళిత మహిళా కౌన్సిలర్ బీఆర్ఎస్‌కు మద్దతుగా చెయ్యి ఎత్తితే రిటర్నింగ్ ఆఫీసర్ సాక్షిగా కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని సమాజం కళ్లారా చూసిందని వెల్లడించారు. తమ కళ్ళెదుట ఒక దళిత మహిళా నాయకురాలిపై కాంగ్రెస్ నాయకులు దాడికి తెగబడితే అధికారులు, పోలీసులు కళ్లప్పగించి చోద్యం చూశారే తప్ప అడ్డుకోలేదని అన్నారు. ఒక్క క్యాతనపల్లే కాదు తొర్రూరు, జనగాం, ఇబ్రహీంపట్నం, జహీరాబాద్ సహా హంగ్ వచ్చిన ప్రతి చోటా ప్రజా తీర్పును గౌరవించకుండా చైర్మన్ పీఠాలను అడ్డదారుల్లో దక్కించుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో భూములను కబ్జా చేసినట్లే, రాజకీయ పీఠాలను కూడా కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. బాల్క సుమన్ ను భేషరతుగా విడుదల చేయాలని, ప్రజాస్వామిక వాతావరణంలో క్యాతన్ పల్లి చైర్మన్ ఎన్నిక జరిగేలా బాధ్యత వహించాలని ఎన్నికల కమిషన్ ను డిమాండ్ చేశారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు

- **ఆన్‌లైన్ ద్వారా నమోదు ప్రక్రియ ప్రారంభం**
- **స్పెషల్ కమిషనర్ ప్రియాంక వెల్లడి**

**హైదరాబాద్,ఫిబ్రవరి 18:** రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ జి ఓ ఎం ఎస్ నెం. 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీ ల్యాన్సర్ మరియు వెటరన్ జర్నలిస్టులు అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి సమాచార శాఖ ప్రత్యేక వెబ్ సైట్ ను రూపొందించామన్నారు. సమాచారశాఖ వెబ్ సైట్ లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ నెల 9వ తేదీ నుండి దరఖాస్తు లను ఆ÷-లనైన్ లో తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రిడిటేషన్ దరఖాస్తు మరియు జారీ పక్రియ నిరంతరం కొనసాగుతుందని, దరఖాస్తు చేసుకునే సమయంలో ఏదైన టెక్నికల్ సమస్యలు ఉత్పన్నమైతే సమాచార శాఖ మీడియా రిలేషన్ విభాగంలో ఈ నెంబర్ 9154170881కు కార్యాలయం పని వేళలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటలలో సంప్రదించవచ్చునని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.


# గాంధీ వివో ఏ సమస్యను పరిష్కరించాలని డిఆర్డిఏ పిడికి వినతి పత్రం అందచేత ..!



**చిట్యాల ప్రతినిధి ఫిబ్రవరి 18 (పీపుల్స్ న్యూస్ )**జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోనిగాంధీ వివోఏ సమస్యను పరిష్కరించాలని గౌరవ వేతనం రాకుండా ఇబ్బంది పెడుతున్న సీసీపై వెంటనే చర్యలు తీసుకొని వేతనం ఇప్పించాలని ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి ఎస్సీ ఎస్టీ కమిటీ మెంబర్ అంబాల చంద్రమౌళి మాదిగ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో డిఆర్డిఏ పీడి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ చిట్యాల మండల కేంద్రానికి చెందిన గాంధీ వీవోఏ కి ఐదు నెలలుగా గౌరవవేతనం రాక నానా ఇబ్బందులు పడుతున్నదనితక్షణమే గౌరవ వేతనం ఇప్పించాలని ఇబ్బంది పెడుతున్న సీసీపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని బాధితురాలికి న్యాయం చేయాలని కోరడం జరిగింది తక్షణమే స్పందించిన పీడీ విచారణ జరిపి వివో ఏ కు న్యాయం చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులుచిట్యాల మధుకర్ ఓబి అధ్యక్షురాలు పోచారపు లక్ష్మి వివో ఏ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలో దొంగల బెడద

### చిన్న చిన్న డబ్బాలే టార్గెట్!



**ఏటూరునాగారం ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (పీపుల్స్ న్యూస్)** ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మండలం కేంద్రంలో దొంగల ఆగడాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. తాళాలు వేసి మూసివేసిన షాపులనే లక్ష్యంగా చేసుకుని దుండగులు రాత్రి వేళల్లో తాళాలు పగులగొట్టి దోపిడీలకు పాల్పడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి.స్థానికుల వివరాల ప్రకారం, దొంగలు పగటి పూట షాపుల పరిస్థితిని గమనించి, రాత్రి సమయాల్లో అమలు చేస్తూ తాళాలు పగులగొట్టి నగదు, చిన్నచిన్న సరుకులను ఎత్తుకెళ్తున్నారు. ముఖ్యంగా చిన్న చిన్న డబ్బాలే టార్గెట్‌గా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలతో వ్యాపారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో పోలీస్ పహారా సరిపడా లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక ఇటీవల స్థానిక బస్సు డిపోలో కూడా దొంగలు చొరబడి ఇనుప రాడ్లు (రాట్లు) తదితర సామగ్రిని తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ ఘటన ప్రజల్లో మరింత ఆందోళన కలిగిస్తోంది. వ్యాపారులు, స్థానికులు పోలీస్ శాఖ వెంటనే స్పందించి రాత్రి పహారాను కట్టుదిట్టం చేయాలని, సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. దొంగలను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు."

# శతక వృద్ధురాలు నాగమ్మ మృతి



**(వెంకటాపూర్ )ములుగు జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18 (పీపుల్స్ న్యూస్):**వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన పోరిక నాగమ్మ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని మంగళవారం అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మూడో తంతు పిల్లలను చూసిందని కుటుంబ సభ్యులు తెలిపారు ఆమెకి కొడుకులు1. పర్తి నాయక్ ,2. జుమ్సింగ్ ,3. సీతారామ్ కూతురు 1.సారమ్మ మనవళ్ళు 1. రాజు 2. సర్దార్ 3. మోహన్ 4. ఉత్తమ్ 5. సోనూ 6. తిరుపతి7. మహాలక్ష్మి మునిమనవళ్ళు 1. గౌతమ్ 2. సిద్ధూ 3. బిట్టు 4. అశ్రిత 5. మిన్ను 6. వర్షిత్ ఉన్నారు. శతకవరోత్రాలు మృతి చెందడంతో అ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి..

### ఘనంగా రేణుక ఎల్లమ్మ 19 వ వార్షికోత్సవం
### మొక్కులు తీర్చుకున్న గౌడ సంఘ సభ్యులు.
### ఆలయ కమిటీ చైర్మన్ మోడెం ఉమేష్ గౌడ్



**రేగొండ,ఫిబ్రవరి 18(పీపుల్స్ న్యూస్)** అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని ఆలయ ఛైర్మెన్ మోడెం ఉమేష్ గౌడ్ అన్నారు.రేగొండ మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో 19వ వార్షికోత్సవ పండగను గౌడ కులస్తులు, గ్రామస్తులు ఉదయం నుంచి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయంలో ఛైర్మెన్ మోడెమ్ ఉమేష్ గౌడ్ తలపై పూర్ణ కుంభం తో గుడి చుట్టూ తిరుగుతూ గ్రామస్తులందరూ ప్రదక్షిణాలు చేశారు. ప్రతి సంవత్సరం ఇలాగే అమ్మవారికి ఆలయాన్ని పూలతో అలంకరించగా, నరేష్ ఆచార్యుల ఆధ్వర్యంలో విగ్నేశ్వర పూజ, రక్షాబంధనం, అమ్మవారికి పంచామృతాభిషేకం, అభిషేకాలు నైవేద్యాలు సమర్పించి హారతి అందించారు..ఈ సందర్భంగా ఉమేష్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి అంటేనే మహిమ గలదని తప్పకుండా ఆ తల్లి దీవెనలతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, తద్వారా అమ్మవారి ఆశీర్వాదం కూడా అందరిపై ఉంచుతూ గ్రామ ప్రజలందరిని క్షేమంగా చూసుకోవాలని వారు కోరారన్నారు. ఆలయంలో పూజల కార్యక్రమంలో పాల్గొన్న గౌడ కుటుంబ సభ్యులకు తీర్థ ప్రసాదాన్ని అందజేయగా, భక్తులకు పులిహోర కార్యక్రమం తడక తిరుపతి గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవ సందర్భంగా గీతా కార్మికులు ఉచితంగా తమ తాటి చెట్లకు లభించిన కల్లును తాటి వనంలో ఉచితంగా పనిచేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి వారణాసి మౌనిక, గౌడ సంఘం నాయకులు తడక మల్లేష్ గౌడ్, బండి సోమయ్య గౌడ్, గండి శంకర్ , పూజారి బిక్షపతి గౌడ్ మాడగాని శంకర్ గౌడ్,పో సుదర్శన్ గౌడ్,పోడేటి రవి, వీరస్వామి, సాంబమూర్తి, మాజీ ఉప సర్పంచ్ పాలకుర్తి బొందయ్య, కత్తి శంకర్ గౌడ్, మోడెం రమేష్ గౌడ్, మాడగాని సారయ్య, తాళ్లపల్లి సుధాకర్, మచ్చిక బొందయ్య,మామిండ్ల రాము, తిరుపతి గౌడ్ , బండి కొమురయ్య, మోటపోతులు సంతోష్ గౌడు,బండి రమేష్ గౌడ్, తిరుపతిగౌడ్, మాడగాని సమ్మయ్య గౌడ్, మాడగాని సదయ్య గౌడ్, ఎల్లస్వామీ గౌడ్, రామచందర్ గౌడ్, సతీష్ గౌడ్,యూత్ నాయకులు మడగాని నరేష్ గౌడ్, సురేష్, పొడేటి శివ గౌడ్, తడక వినయ్ గౌడ్, వెంకటేష్, పూజారి నాగరాజు, నరేష్, నాగేష్,తదితర గీతా కార్మికులు పాల్గొన్నారు.

# కోటంచ శ్రీ లక్ష్మీ నరసింహ జాతర బ్రహ్మోత్సవాల విజయవంతంకు కృషి చేయాలి

### కోటంచలో జిల్లా కలెక్టర్ ఎస్పీ అధికారులతో ఎమ్మెల్యే గండ్ర సమీక్ష సమావేశం.











**రేగొండ,ఫిబ్రవరి18(మెట్రో డిజిటల్ న్యూస్):** భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కోటంచ సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. కోటంచలో జరిగే లక్ష్మీ నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు, విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.బుధవారం రేగొండ మండలం కొడవటంచలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ గౌడ్ తో కలిసి ఏర్పాట్లు పై పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ నెల 18 నుండి 21 వరకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ అలాగే ఈనెల 26 నుండి మార్చి 5 వ తేదీ వరకు జాతర బ్రహ్మోత్సవాలు నిర్వహణ జరుగుతుందని తెలిపారు. జాతర, బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.ఈనెల 21వ తేదీన త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారితో పాటు శాసన సభ స్పీకర్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు ఇతర వీఐపీ లు స్వామి వారి దర్శనార్థం కొడవటంచ రానున్నారని అన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది సుమారు 12 కోట్ల రూపాయలతో కొడవటంచ ఆలయం పునర్నిర్మాణం చేపట్టడం జరిగిందని కాబట్టి భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు, మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, అందించాలని తెలిపారు.తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు తో పాటు చుట్టుపక్కల జిల్లాల నుండి ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని సూచించారు.ఆలయ ఆవరణలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సైతం అందుబాటులో ఉంచాలనిసూచించారు. అగ్నిమాపక శాఖ ద్వారా అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొడవటంచను కలుపుకొని ఉన్న ప్రధాన రహదారులకు ఇరువైపుల పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు తొలగించాలని సూచించారు. వీఐపీలు, ఇతర ప్రైవేట్ వాహనాల పార్కింగ్ కోసం పార్కింగ్ స్థలాలను గుర్తించి సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి రోజు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కొడవటంచ ఆలయం పునర్నిర్మాణం విగ్రహ పునః ప్రతిష్ఠ, జాతర బ్రహ్మోత్సవాలు సందర్భంగా అధికారులు అంకిత భావంతో విధులు నిర్వహించాలని తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పని చేసి జాతరను విజయవంతం చేయాలని స్పష్టంచేశారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు విధులు నిర్వహణకు అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు.ఎస్పీ సంకీర్త్ గౌడ్ మాట్లాడుతూ..జాతర బ్రహ్మోత్సవాలు , పునః ప్రతిష్ట కార్యక్రమాలకు పటిష్ఠ బందోబస్త్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వీఐపీల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తామని జాతర కు వచ్చే భక్తులకు ఇబ్బంధులు తలెత్తకుండా పోలీసు శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.అనంతరం మేళ తాళాలతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ పునర్నిర్మాణం జరిపిన ఆలయం వద్ద గుమ్మడికాయ కొట్టి పూజా కార్యక్రమం నిర్వహించారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదే రోజు సాయంత్రం డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ రామచంద్రనాయక్ ఎమ్మెల్యే సత్యనారాయణ రావు తో గుడి నిర్మాణాన్ని పర్యవేక్షించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పి ఆర్ డి ఈ రవికుమార్, సునీల్ కుమార్, తాసిల్దార్ శ్వేత,ఎంపీడీవో యం వెంకటేశ్వర్ రావు ఎంపీవో గడ్డం రాంప్రసాద్, స్థానిక పి హెచ్ సి వైద్యాధికారులు హిమ బిందు, డాక్టర్ రూపేష్, స్థానిక సర్పంచి సావిటి మొగిలి పంచాయతీ కార్యదర్శి అమూల్య ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ సౌజన్య, ఆలయ ఈవో మహేష్, కోటంచ ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్ జిల్లా సీనియర్ నాయకుడు మీడియా ఇన్చార్జి మోడెం ఉమేష్ గౌడ్ , పుల్లూరి బాబురావు,మాజీ ఎంపీటీసీల జిల్లా ఫోరం అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్ రావు జిల్లా మార్కెట్ చైర్మన్ కిష్టయ్య, సర్పంచ్ లు మీనా సురేష్, వారణాసి మౌనిక అజయ్, సర్పంచ్ మామిడి శెట్టి రవీందర్,కొలుగూరి రాజేశ్వరరావు, గద్దే రఘు, టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి ఆలయ సిబ్బంది గోరంట్ల శ్రావణ్, రవి, సుదర్శన్, బోసు రవి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి రంజాన్ ఉపవాసాలు

### తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, మహమ్మద్ సర్వర్ అహ్మద్ (లక్ష్మీదేవి పేట )







**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (పీపుల్స్ న్యూస్)** ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసం రంజాన్ (దీనిని 'రమదాన్' అని కూడా పిలుస్తారు). ఇస్లాం ఐదు స్తంభాలలో ఉపవాసం (రోజా) ఒకటి. ఈ మాసం యొక్క ప్రత్యేకతలను ఈ క్రింద చూడవచ్చు: 1. పవిత్ర ఖురాన్ అవతరణ రంజాన్ మాసంలోనే అల్లాహ్ తన సందేశమైన పవిత్ర ఖురాన్ను మహమ్మద్ ప్రవక్త ద్వారా మానవాళికి ప్రసాదించాడని ముస్లింల నమ్మకం. అందుకే ఈ మాసంలో ఖురాన్ పఠనానికి అత్యంత ప్రాముఖ్యత ఉంటుంది. 2. ఉపవాసం (రోజా)ముస్లింలు సూర్యోదయానికి ముందు (సహర్) నుండి సూర్యాస్తమయం (ఇఫ్తార్) వరకు ఆహార పానీయాలు తీసుకోకుండా కఠిన ఉపవాసం పాటిస్తారు. ఇది కేవలం ఆకలిని భరించడం మాత్రమే కాదు, శరీరంతో పాటు మనస్సును కూడా నియంత్రించుకోవడం. 3. ఆధ్యాత్మిక క్రమశిక్షణఈ నెలలో ముస్లింలు కింది అంశాలపై దృష్టి పెడతారు: ప్రార్థనలు: ఐదు పూటల నమాజుతో పాటు, రాత్రి వేళల్లో 'తరావీహ్' అనే ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. దానగుణం (జకాత్): తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దానంగా ఇవ్వడం ఈ మాసంలో విధిగా భావిస్తారు. దీనివల్ల సమాజంలో పేదరికం తగ్గుతుందని నమ్ముతారు.క్రమశిక్షణ: అబద్ధాలు ఆడటం, ఇతరులను విమర్శించడం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంటారు. 4. షబ్-ఎ-ఖదర్ (లైలతుల్ ఖదర్)రంజాన్ చివరి పది రోజుల్లో వచ్చే ఒక ప్రత్యేక రాత్రిని 'షబ్-ఎ-ఖదర్' అంటారు. ఈ ఒక్క రాత్రి చేసే ప్రార్థన వెయ్యి నెలల ప్రార్థనతో సమానమని భావిస్తారు. 5. ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్ పండుగ) నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం, ఆకాశంలో నెలవంక కనిపించగానే ఈద్-ఉల్-ఫితర్ పండుగను జరుపుకుంటారు. కొత్త బట్టలు ధరించి, ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేసి, 'షీర్ ఖుర్మా' (సేమియా పాయసం) వంటి రుచికరమైన వంటకాలతో పండుగను ఆస్వాదిస్తారు.

# సినీ కళాకారుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



### ఇల్లు కోల్పోయి దిక్కు తోచని స్థితిలో తాళ్లపల్లి దామోదర్ గౌడ్ కుటుంబం.





**రేగొండ,ఫిబ్రవరి18(పీపుల్స్ న్యూస్)**రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా రేగొండ మండలం భాగిర్తి పేట గ్రామానికి చెందిన సినీ కళాకారుడు కార్మికుడు తాళ్లపల్లి దామోదర్ గౌడ్ కు చెందిన ఇల్లు రోడ్డు వెడల్పు కార్యక్రమంలో సర్వం కోల్పోయారు. సినీ ఇండస్ట్రీలో కళాకారులుగా వెలుగుతూ.. మధ్య తరగతి జీవితం గడిపే దామోదర్ గౌడ్ కు ముగ్గురు కూతుళ్లు భార్య ఉన్నారు. గత కొన్ని నెలల నుంచి భాగిర్తి పేట మెయిన్ రోడ్డు నుంచి రహదారి కోసం ప్రభుత్వం రోడ్డు నిర్మాణ పనులను చేస్తున్న క్రమంలో దామోదర్ కు చెందిన ఇల్లు మొత్తం కూలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో కుటుంబం ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ముగ్గురు ఆడపిల్లలు కలిగిన దామోదర్ గౌడ్ కుటుంబ పరిస్థితి సర్వం కోల్పోయి దిక్కు తోచిన స్థితిలో ఉండడంతో గ్రామపంచాయతీ పాలకవర్గం దామోదర కుటుంబానికి ప్రభుత్వం సినీ ఇండస్ట్రీలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని తీర్మానం చేయగా, దామోదర్ పరిస్థితిని గ్రామ ప్రజలు కూడా ఆయనపై సానుభూతితో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నారు.మధ్య తరగతి కుటుంబానికి చెందిన తాళ్లపల్లి దామోదర్ గౌడ్ కు చెందిన గత కొన్ని ఏళ్ల కింద కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా తన సంపాదనతో సుమారు రెండు అంకెల లక్షల విలువ చేసే మూడు సెటర్లతో ఇల్లు కట్టుకొని జీవనం కొనసాగిస్తున్న నేపథ్యంలో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా ఇల్లు కోల్పోయిన కళామతల్లి ముద్దుబిడ్డ దామోదర్ గౌడ్ కుటుంబాన్ని జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పందించి ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా జన విజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ.

### జిల్లా ఫారెస్ట్ అధికారి నవీన్ రెడ్డి.




**రేగొండ,ఫిబ్రవరి 18( పీపుల్స్ న్యూస్):**భూపాలపల్లి జిల్లా అటవీశాఖ కార్యాలయంలో జన విజ్ఞాన వేదిక భూపాల పల్లి జిల్లా కమిటీ జన విజ్ఞాన వేదిక కాలమానిని గోడ పత్రిక ఆవిష్కరణ కార్య క్రమం జరిగింది.ఈ కార్యక్ర మంలో గోడ పత్రికను జిల్లా అటవీ అధికారి యం నవీన్ రెడ్డి( ఐ ఎఫ్ ఎస్) ప్రొబెషనరీ అధి కారి యష్ చంద్రప్రకాష్ సింఘాల్ ( ఐ ఎఫ్ ఎస్), జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి. జన విజ్ఞాన వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, పొగాకుల రాధాకృష్ణ, వేల్పుల రాజు లచే ఆవిష్క రణ జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి యం నవీన్ రెడ్డి మాట్లాడుతూ పర్యా వరణ పరిరక్షణలో జన విజ్ఞాన వేదిక కృషి ని అభినందిస్తూ. భూపాలపల్లి జిల్లాలో విస్తరించి అడవిని మరియు జీవ వైవిధ్యాన్ని ప్రజలు అందరు కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. భూపాల పల్లి జిల్లాలో ఏకోటూరిజం. అటవీ క్షేత్ర పర్యటనలు. పాండవుల గుట్టలు. బొగ్గులవాగు. గోదావరి పరివాహక పర్యటనలను అటవీ శాఖ ప్రోత్సాహస్తుందని జిల్లాలోని ప్రజలు. విద్యార్థు లు సందర్శించాలని కోరారు.మానవ మనుగడకు అడవులు ఎంతో దోహదం చేస్తాయని. అటవీ జీవులకు హాని చేయకుండా వాటిని కాపాడాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో సైన్స్ ఆఫీసర్ బర్ల స్వామి మాట్లాడుతూ జిల్లాలో ఏకోటూరిజం. పర్యావరణ పరిరక్షణ కు విద్యా శాఖ మరియు జన విజ్ఞాన వేదిక సంయుక్తంగా త్వరలో విద్యార్థులకు కార్యక్రమంలు రూపొందించడం జరుగుతుంది అని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ప్రొబెషనరీ ఆఫీసర్ చంద్రప్రకాష్ సింఘాల్ . ఐ ఎఫ్ ఎస్ జన విజ్ఞాన వేదిక భూపాలపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొగాకుల రాధాకృష్ణ. వేల్పుల రాజు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అడవుల్లో హై అలర్ట్

### ములుగు సరిహద్దుల్లో భారీగా పోలీసు బలగాల మోహరింపు



**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (పీపుల్స్ న్యూస్)**వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఒక్కసారిగా ఉత్కంఠ నెలకొంది. ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల అటవీ సరిహద్దుల్లో సాయుధ బలగాలు భారీగా మోహరించాయి. మావోయిస్టు దళాల కదలికలు ఉన్నాయనే ఇంటెలిజెన్స్ సమాచారంతో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. ఏజెన్సీ ప్రాంతాలను జల్లెడ పడుతూ కూంబింగ్ కార్యకలాపాలను ముమ్మరం చేశారు.

అడవుల్లో అలజడి.. గాలింపు ఉధృతం

ముత్తారం మండలంలోని సర్వాయిపేట అడవుల నుంచి ఇతర ప్రాంతాల వరకు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర ఉన్నత స్థాయి నిఘా విభాగం (ఎస్ ఐ బీ), గ్రేహౌండ్స్ దళాలు రంగంలోకి దిగాయి. ప్రత్యేక బలగాలతో కలిసి అటవీ లోయలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు మావోయిస్టు అగ్ర నాయకత్వం ఈ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు పక్కా సమాచారం అందడంతో పోలీసులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు.

వ్యూహాత్మక ప్రాంతాల్లో చెక్ పోస్టులు

పెద్దాపూర్, కొప్పుగుట్ట, గండికామారం లాంటి కీలక ప్రాంతాల్లో పోలీసు పహారా పెరిగింది. అడ్డగుట్ట అడవుల్లో సాయుధ బలగాలు స్థావరాలను ఏర్పాటు చేసుకున్నాయి. ప్రధాన రహదారుల మీద చెక్ పోస్టులు నిర్మించి అటుగా వెళ్లే ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు. అనుమానిత వ్యక్తుల వివరాలను సేకరిస్తూ అడవి లోపలికి వెళ్లే మార్గాలను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

గ్రామాలపై నిఘా.. స్థానికులకు సూచనలు

అటవీ పరిసర గ్రామాల్లో పోలీసులు పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. బలగాల మోహరింపుతో ఏజెన్సీ ప్రాంతాల్లో యుద్ధ వాతావరణం కనిపిస్తోంది. ఏ క్షణంలోనైనా ఎదురుకాల్పులు జరిగే అవకాశం ఉందన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. అటు ఛత్తీస్గఢ్ సరిహద్దుల నుంచి కూడా మావోయిస్టులు ప్రవేశించకుండా గస్తీని పెంచారు

## కళ్ళు పోతున్నాయి

### నరకంగా మారిన రాత్రి ప్రయాణం

### ప్రమాదాలకు ప్రధాన కారణం ఎల్ఈడీ లైట్లు

### సగం లైట్ స్టిక్కర్ నిబంధన జాడలేదు



**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18( పీపుల్స్ న్యూస్)** రాత్రి 7గంటల తరువాత వాహనాలు నడపాలంటే భయ మేస్తోంది. ఎదురొచ్చే వాహనాల ఎల్ఈడి లైట్స్ వల్ల కళ్ళు క ని పి ం చ క ం డ పోతున్నాయి కొత్తగా వచ్చే వాహనాలు కొత్తగా ఎల్ఈడి లైట్స్ తో వస్తున్నాయి.ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ కరువు. నియంత్రణ జాడ ఎక్కడ లేదు. గతం లో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేది.. ఆ రూల్ తీసేసారో ఉందో తెలీదు. ఎల్ఇడి లైట్ ల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక....కళ్ళు మసకబారి ఏమీ కనపడకుండా పోయి. ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి, కనుక సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్స్ ల కు వస్తున్న ఎల్ఈడి లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ, బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను పునరుద్ధరించాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇటుక బట్టీ వలన .. స్వచ్ఛమైన గాలి కరువు.!

### మౌనం వహిస్తున్న అధికారులు. ! ప్రజల కోసం పని చేయాలా..? అక్రమార్కులకు అండగా నిలవాలా.!










**కుత్బుల్లాపూర్ : ఫిబ్రవరి 18 (పీపుల్స్ న్యూస్)**

స్వచ్ఛమైన గాలిని పీల్చుకునేందుకు కూడా స్థానికులు భయపడు తున్న ఘటన.. కొందరు స్వార్థపరులు డబ్బులు సంపాదనే లక్ష్యంగా కాలుష్యం వెదజల్లే ఇటుక బట్టీలను నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాల పాలిట యమపాషాలుగా మారారు. ఇదంతా దుండిగల్ రెవెన్యూ పరిధిలోని కోతి నారు చెరువు చుట్టూ కొనసాగుతున్న తతంగం. వ్యవసాయం కోసం పేదలకు కేటాయించిన అసైన్డ్ భూముల్లోనే ఇటుక బట్టీలు నడుస్తుండటం ప్రజల ప్రాణాలు మీదికి వస్తుంది. చెరువు పరిసరాల్లో ఎక్కడ చూసినా పొగ ఎర్రటి ధూళి, కాలుష్య వాసనలతో జీవనం దుర్భరంగా మారిందని స్థానికులు వాపోతున్నారు.

**చెరువు కాలుష్యం... ఆరోగ్యానికి ముప్పు**

ఇటుక బట్టీల నుంచి వెలువడుతున్న పొగ, రసాయనాలు చెరువు నీటిని పూర్తిగా కాలుష్యానికి గురిచేశాయని సమీప ప్రజలు చెబుతున్నారు. ఈ నీటిని పశువులు తాగడం, భూగర్భ జలాలు కలుషితం కావడం వల్ల అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. శ్వాసకోశ సమస్యలు, చర్మవ్యాధులు ఎక్కువవుతున్నాయని మహిళలు, వృద్ధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధ్యత కలిగిన అధికారులుగా అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుకుల బట్టిలపై చర్యలు తీసుకోవలసిన అధికారులు అక్రమ సంపాదనకు అలవాటు పడి అడ్డగోలు లంచాలు తీసుకుంటూ ఇలాంటి అక్రమ వ్యాపారాలకు మద్దతు తెలుపుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ప్రభుత్వ అధికారులుగా ప్రజల కోసం ప్రభుత్వం కోసం పనిచేయాల్సిన వారు అక్రమార్కుల కోసం పనిచేయడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదలకు వ్యవసాయం చేసుకొని బతకాలని ఇచ్చిన అసైన్డ్ భూములలో ఇటుక బట్టీలను నిర్వహిస్తూ సమీప ప్రాంతాలలో కాలుష్యానికి ప్రత్యక్షంగా కారణమవుతున్నారని ప్రజల మండిపడుతున్నారు.

**అధికారుల మౌనం... ముడుపుల అనుమానం**

దుండిగల్ , గాగిల్లాపూర్ నడుమధ్యన జరుగుతున్న అక్రమ ఇటుక బట్టీల పై స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. అనుమతులు లేకుండా బట్టీలు నడుస్తున్నా ఎందుకు మూసివేయడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొంతమంది అధికారులకు ముడుపులు అందుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఒకవైపు కోతి నారు చెరువును మరోవైపు ప్రజలను కాలుష్యం బాధ నుండి రక్షించేందుకు వెంటనే అక్రమ ఇటుక బట్టీలను నిలిపివేయాలని, గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రజల ఆరోగ్యం కంటే లాభాలకే ప్రాధాన్యం ఇస్తే పరిస్థితి మరింత విషమిస్తుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.ఇటుక బట్టీ వలన .. స్వచ్ఛమైన గాలి కరువు.!

మౌనం వహిస్తున్న అధికారులు. !


**ప్రజల కోసం పని చేయాలా..?**

**అక్రమార్కులకు అండగా నిలవాలా.!**

స్వచ్ఛమైన గాలిని పీల్చుకునేందుకు కూడా స్థానికులు భయపడుతున్న ఘటన..కొందరు స్వార్థపరులు డబ్బులు సంపాదనే లక్ష్యంగా కాలుష్యం వెదజల్లే ఇటుక బట్టీలను నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాల పాలిట యమపాషాలుగా మారారు. ఇదంతా దుండిగల్ రెవెన్యూ పరిధిలోని కోతి నారు చెరువు చుట్టూ కొనసాగుతున్న తతంగం. వ్యవసాయం కోసం పేదలకు కేటాయించిన అసైన్డ్ భూముల్లోనే ఇటుక బట్టీలు నడుస్తుండటం ప్రజల ప్రాణాలు మీదికి వస్తుంది. చెరువు పరిసరాల్లో ఎక్కడ చూసినా పొగ ఎర్రటి ధూళి, కాలుష్య వాసనలతో జీవనం దుర్భరంగా మారిందని స్థానికులు వాపోతున్నారు.

**చెరువు కాలుష్యం... ఆరోగ్యానికి ముప్పు**

ఇటుక బట్టీల నుంచి వెలువడుతున్న పొగ, రసాయనాలు చెరువు నీటిని పూర్తిగా కాలుష్యానికి గురిచేశాయని సమీప ప్రజలు చెబుతున్నారు. ఈ నీటిని పశువులు తాగడం, భూగర్భ జలాలు కలుషితం కావడం వల్ల అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. శ్వాసకోశ సమస్యలు, చర్మవ్యాధులు ఎక్కువవుతున్నాయని మహిళలు, వృద్ధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధ్యత కలిగిన అధికారులుగా అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుకుల బట్టిలపై చర్యలు తీసుకోవలసిన అధికారులు అక్రమ సంపాదనకు అలవాటు పడి అడ్డగోలు లంచాలు తీసుకుంటూ ఇలాంటి అక్రమ వ్యాపారాలకు మద్దతు తెలుపుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ప్రభుత్వ అధికారులుగా ప్రజల కోసం ప్రభుత్వం కోసం పనిచేయాల్సిన వారు అక్రమార్కుల కోసం పనిచేయడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదలకు వ్యవసాయం చేసుకొని బతకాలని ఇచ్చిన అసైన్డ్ భూములలో ఇటుక బట్టీలను నిర్వహిస్తూ సమీప ప్రాంతాలలో కాలుష్యానికి ప్రత్యక్షంగా కారణమవుతున్నారని ప్రజల మండిపడుతున్నారు.

**అధికారుల మౌనం... ముడుపుల అనుమానం**

దుండిగల్ , గాగిల్లాపూర్ నడుమధ్యన జరుగుతున్న అక్రమ ఇటుక బట్టీల పై స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. అనుమతులు లేకుండా బట్టీలు నడుస్తున్నా ఎందుకు మూసివేయడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొంతమంది అధికారులకు ముడుపులు అందుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఒకవైపు కోతి నారు చెరువును మరోవైపు ప్రజలను కాలుష్యం బాధ నుండి రక్షించేందుకు వెంటనే అక్రమ ఇటుక బట్టీలను నిలిపివేయాలని, గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రజల ఆరోగ్యం కంటే లాభాలకే ప్రాధాన్యం ఇస్తే పరిస్థితి మరింత విషమిస్తుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.


# టిజిఎఫ్ఎస్ఎల్ రాత పరీక్షల తేదీలను ప్రకటించిన రిక్రూట్మెంట్ బోర్డ్



**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 18, (పీపుల్స్ న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (టిజిఎఫ్ఎస్ఎల్)లో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి సంబంధించి రాత పరీక్షల షెడ్యూలును తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టి ఎస్ ఎల్ పి ఆర్ బి) చైర్మన్ వివి శ్రీనివాసరావు బుధవారం ప్రకటించారు. గత నెల 20 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించిన సర్టిఫికేట్ల వెరిఫికేషన్ ప్రక్రియలో మొత్తం 4,664 మంది అభ్యర్థులకు గాను 3,760 మంది హాజరై తమ ధృవపత్రాలను పరిశీలించుకున్నారని తెలిపారు. అభ్యర్థుల నుంచి సేకరించిన సమాచారాన్ని నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, మెరిట్ మార్కులు , రిజర్వేషన్ల ప్రాతిపదికన ఒక్కో పోస్టుకు 1:5 నిష్పత్తిలో అభ్యర్థులను రాత పరీక్షకు ఎంపిక చేసినట్లు బోర్డు చైర్మన్ వెల్లడించారు. ఇందుకు సంబంధించిన కట్-ఆఫ్ మార్కులు, ఎంపికైన వారి వివరాలను బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామన్నారు.షెడ్యూలు ప్రకారం ఈ రాత పరీక్షలు మార్చి 5, 6, 7 తేదీలలో హైదరాబాద్‌లోని మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో జరగనున్నాయనీ ,ప్రతి టెక్నికల్ పేపర్ పరీక్షా సమయం ఒక గంట మాత్రమే ఉంటుందని, మధ్యలో అభ్యర్థులను బయటకు అనుమతించబోమని బోర్డు చైర్మన్ స్పష్టం చేశారు. పరీక్షా విధానం పూర్తిగా వివరణాత్మక (డిస్క్రిప్టివ్) పద్ధతిలో ఉండి, మొత్తం 10 ప్రశ్నలకు అభ్యర్థులు సమాధానాలు రాయాల్సి ఉంటుందన్నారు. ఒక్కో ప్రశ్నకు సుమారు 100 పదాలలో సమాధానం ఇవ్వాల్సి ఉండగా, అన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం తప్పనిసరి. ఈ పరీక్షను మొత్తం 100 మార్కులకు (ప్రశ్నకు 10 మార్కులు) నిర్వహించి, ఆ మార్కులను నోటిఫికేషన్‌లో పేర్కొన్న వెయిటేజీ ప్రకారం తుది మెరిట్ లెక్కింపునకు పరిగణనలోకి తీసుకుంటారని తెలిపారు.పరీక్షల సమయపాలన విషయానికి వస్తే, మార్చి 5న మూడు సెషన్లలో సైంటిఫిక్ ఆఫీసర్, సైంటిఫిక్ అసిస్టెంట్ (ఫిజికల్/జనరల్ మరియు కంప్యూటర్స్), ల్యాబ్ అటెండెంట్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు పరీక్షలు నిర్వహిస్తామనీ,మార్చి 6న కెమికల్ విభాగానికి చెందిన సైంటిఫిక్ ఆఫీసర్, అసిస్టెంట్, టెక్నీషియన్ పోస్టులకు, మార్చి 7న బయాలజీ/సెరోలజీ విభాగాలకు చెందిన వివిధ పోస్టులకు పరీక్షలు జరగనున్నాయన్నారు. రాత పరీక్షకు ఎంపిక కాని అభ్యర్థులకు తమ సందేహాలను నివృత్తి చేసుకునేందుకు వెసులుబాటు కల్పించామని తెలియజేశారు. అర్హత విషయంలో ఏవైనా వివరణలు కోరదలిస్తే, ఫిబ్రవరి 18వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 21వ తేదీ ఉదయం 8 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థులు తమ లాగిన్ ద్వారా ఒక్కో పోస్టుకు రూ. 500 చొప్పున ఫీజు చెల్లించి వివరణ కోరాల్సి ఉంటుంది. హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ తదితర వివరాలను త్వరలోనే వెబ్‌సైట్‌లో వెల్లడిస్తామని బోర్డు చైర్మన్ వి.వి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## పార్క్ ల అభివృద్ధి తో ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుంది

### మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్





**సనత్ నగర్, ఫిబ్రవరి 18, (పీపుల్స్ న్యూస్ ) :** పార్క్ ల అభివృద్ధి తో ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం పద్మారావు నగర్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పద్మారావు నగర్ స్ట్రీట్ నెంబర్ 1 కాలనీ వాసులు వెస్ట్ మారేడ్ పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి సన్మానించారు. తమ కాలనీలోని పార్క్ ను పవన్ కుమార్ గౌడ్ సూచన మేరకు బి ఆర్ ఎస్ నాయకులు పుష్వంత్ రెడ్డి దత్తత తీసుకొని ఎంతో అభివృద్ధి చేశారని, షటిల్ కోర్టును అందుబాటులో కి తీసుకొచ్చారని కాలనీ వాసులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు వివరించారు. ఈ సందర్భంగా పుష్వంత్ రెడ్డి ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందించారు. అదేవిధంగా .జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ విభాగం నుండి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పోర్ట్స్ అధికారి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి కాలనీ వాసులకు షటిల్ బ్యాట్స్, నెట్, కాక్స్ ఇతర క్రీడా సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు వహీద్, ఖయ్యూమ్, రాంరెడ్డి, సంజయ్, సురేష్, సోహైల్, సాయిరాం చారి, మహేందర్ గౌడ్, ముక్కా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తన ఉదారత్వాన్ని చాటుకున్న మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని

**సనత్ నగర్, ఫిబ్రవరి 18, (పీపుల్స్ న్యూస్ ) :**మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మరోసారి తన ఉదారత్వాన్ని చాటుకున్నారు. బేగంపేట లోని బ్రాహ్మణ వాడిలో గల శ్రీ స్వామి రామానంద తీర్థ మెమోరియల్ లో చదువుతున్న విద్యార్థులకు అన్ని పాఠ్యపుస్తకాలను ప్రతి సంవత్సరం తలసాని ట్రస్ట్ ద్వారా అందజేస్తామని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. బుధవారం శ్రీ స్వామి రామానంద తీర్థ మెమోరియల్ లో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్సీ సురభి వాణిదేవి తో కలిసి ప్రారంభించారు. ముందుగాస్వర్గీయ మాజీ ప్రధాని పీవి నర్సింహ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల ప్రదర్శనలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ శ్రీ స్వామి రామానంద తీర్థ శిష్యులు, భారతరత్న మాజీ ప్రధాని పీవి నర్సింహ రావు ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ ట్రస్ట్ ద్వారా అనేకమంది పేద విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ అనేకమందిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. పీవి నర్సింహ రావు మరణానంతరం ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి తండ్రి ఆశయాలు, లక్ష్య సాధన కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. పేద విద్యార్థులకు ఎంతగానో సేవలు అందిస్తున్న శ్రీ స్వామి రామానంద తీర్థ మెమోరియల్ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రకటించారు. ప్రస్తుతం నర్సరీ నుండి 7 వ తరగతి వరకు ఉన్న మెమోరియల్ ను 10 వ తరగతి వరకు అప్ గ్రేడ్ కు కృషి చేస్తానని, అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు అవసరమైన క్రీడాసామాగ్రి, ఫర్నిచర్ ను కూడా తలసాని ట్రస్ట్ ద్వారా అందజేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రెటరీ, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, మెమోరియల్ ప్రిన్సిపాల్ వాసుకి, మేనేజర్ అరుణ శ్రీ, మాజీ కార్పొరేటర్ టి.మహేశ్వరి, నాయకులు శ్రీహరి, నరేందర్, శ్రీనివాస్ గౌడ్, శేఖర్, ఆరీఫ్, మోహిన్, శ్యామ్, భరత్, నాని, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






# డాలర్ డ్రీమ్స్ కాలనీలో భారీగా డాలర్స్..?

## టౌన్ ప్లానింగ్ అధికారులకు భారీగా ముడుపులు..!

**కుత్బుల్లాపూర్ : ఫిబ్రవరి 18 (పీపుల్స్ న్యూస్):**దుండిగల్ సర్కిల్ పరిధిలోని బౌరంపేట డాలర్ డ్రీమ్స్ కాలనీలో ఓ కమర్షియల్ భవనం నుండి టౌన్ ప్లానింగ్ అధికారులకు పెద్ద మొత్తంలో ముడుపులు అందినట్లు ఆరోపణలు ఉన్నాయి. డాలర్ డ్రీమ్స్ కాలనీలోని ప్లాట్ నెంబర్ 5 లో ఓ నిర్మాణదారుడు +o2 నిర్మాణానికి అనుమతి తీసుకుని, ఏకంగా +o4 కమర్షియల్ భవనంగా తీర్చిదిద్దాడు. దీనిపై గతంలో టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు అందగా... ఆచితూచి అడుగులు వేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఎట్టకేలకు అదనంగా నిర్మించిన అంతస్తుల స్లాబులకు రంధ్రాలు వేసి “మమ “అనిపించారు. అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం అంటే కేవలం అంతస్తులకు రంధ్రాలు చేసి వెళ్లిపోవడమే కాదని, ఆ అక్రమ నిర్మాణం పై నిరంతరం నిఘ ఉండాలని ప్రజలు పేర్కొంటున్నారు.

**అక్రమ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ .!**


దుండిగల్ ప్రాంతంలో టౌన్ ప్లానింగ్ అధికారుల వ్యవహారంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డాలర్ డ్రీమ్స్ కాలనీ ప్లాట్ నెంబర్ 5 లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణానికి ముడుపులు ముట్టడంతోనే గతంలో అక్రమంగా తేల్చిన నిర్మాణానికి ఇప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒకప్పుడు అదే భవనాన్ని అక్రమ నిర్మాణంగా గుర్తించి చర్యలు తీసుకున్న అధికారులు, ప్రస్తుతం దానిని సక్రమ నిర్మాణంగా ఎలా పరిగణిస్తున్నారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

స్థానికుల ప్రకారం, సంబంధిత భవనంపై గతంలో నోటీసులు జారీ చేసి పనులు దానిపై చర్యలు తీసుకోగా.. తాజాగా మళ్లీ నిర్మాణ కార్యకలాపాలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ పరిణామం వెనుక అధికారులకు లంచాలు అందినట్లుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నియమ నిబంధనలను పట్టించుకోకుండా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తే పట్టణ అభివృద్ధి సంస్థ ఆదాయం దెబ్బతింటుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇదిలా ఉండగా, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించకపోతే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మరింత పెరిగే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

**కమర్షియల్ భవనాలు... ప్రభుత్వానికి ఆదాయమా..?**
**లేక అక్రమ వ్యాపారాల కేంద్రాలా?**

నగరాల్లో కమర్షియల్ భవనాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. షాపింగ్ కాంప్లెక్సులు, కార్యాలయ సముదాయాలు, గోదాములు, ఫంక్షన్ హాల్స్ వంటి వాణిజ్య భవనాల ద్వారా ప్రభుత్వానికి భారీ స్థాయిలో పన్నుల రూపంలో ఆదాయం రావాల్సి ఉంది. కానీ వాస్తవ పరిస్థితులు మాత్రం వేరే కథ చెబుతున్నాయి. అనుమతులు ఒక విధంగా తీసుకుని, వాస్తవంగా మరొక విధంగా వినియోగించడం సాధారణమైపోయింది. నివాస భవనాలుగా అనుమతి తీసుకుని కమర్షియల్ కార్యకలాపాలు నిర్వహించడం, పూర్తి కమర్షియల్ భవనాలు నిర్మించి సరైన లైసెన్సులు లేకుండా వ్యాపారాలు సాగించడం, ప్రాపర్టీ ట్యాక్స్‌ను తక్కువ కేటగిరీలో చెల్లించడం వంటి అక్రమాలు జరుగుతున్నాయి. దీంతో ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం కోల్పోతున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. కమర్షియల్ భవనాలపై విధించే పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, ఫైర్ సేఫ్టీ క్లియరెన్సులు, పార్కింగ్ ఫీజులు వంటి అనేక చార్జీలు ప్రభుత్వ ఖజానాకు చేరకుండా మాయమవుతున్నాయి.స్థానిక ప్రజలు చెబుతున్నదేమిటంటే--- కొంతమంది భవన యజమానులు అధికారుల నిర్లక్ష్యాన్ని లేదా లూప్‌హోల్స్‌ను ఉపయోగించుకుని అక్రమంగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారని. కొన్నిచోట్ల అధికారులు తనిఖీలు నిర్వహించినా, చర్యలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రతి కమర్షియల్ భవనానికి డిజిటల్ సర్వే నిర్వహించి, వినియోగ విధానాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, క్రమం తప్పకుండా తనిఖీలు చేయడం, పన్ను ఎగవేతపై కఠిన చర్యలు తీసుకోవడం అవసరం. అంతేకాకుండా, ప్రజలు కూడా అక్రమ వినియోగంపై సమాచారం అందించే విధంగా ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు.ప్రభుత్వానికి ఆదాయం పెరగాలంటే, కమర్షియల్ భవనాల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరం. లేని పక్షంలో అక్రమ వ్యాపారాల వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం, ప్రజలకు అసౌకర్యం, నగర ప్రణాళికకు భంగం తప్పదని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.



OFFICE OF THE DUNDIGAL MUNICIPALITY
MEDCHAL - MALKAJGIRI DISTRICT
TG-bPASS

TG-bPASS - BUILDING PERMIT ORDER U/S.174(2) OF TELANGANA MUNICIPALITIES ACT 2019
(WITHOUT MORTGAGE)

To,
Sri. GORAK JAGDISH
S/o SRI.GORAK SRIHARI
HNO:8-4-370/190,RAJ NAGAR,BORABANDA,HYDERABAD-500018

| Application No / Permit No | 477593/DUND/0092/2025 |
| --- | --- |
| Date | 31-01-2025 |

Sir/Madam,

Sub: Dundigal Municipality, Medchal - Malkajgiri District - Permission for construction of individual Residential Building in 150.48 Sq.Mtrs (179.97 Sq.Yds) consisting of Stilt for Parking + 2 Upper Floor situated at Plot No: 5, Street/Road: DOLLAR DREAMS, Locality: DOLLAR DREAMS, Survey No: 430/PART,432/PART AND 433/PART, Bowrampet(V), Dundigal-Gandimaisamma(M), Dundigal, Medchal - Malkajgiri(Dist). Building Permit Order- Issued - Reg

Ref:
1. Your Application No:477593/DUND/0092/2025 dated: 31-01-2025
2. G.O.Ms.No. 168 MA&UD, Dt.07-04-2012.
3. G.O.Ms.No.7 MA&UD, Dt.05-01-2016.
4. G.O.Ms.No. 62, MA&UD Dt. 21-03-2020.


Your application for individual residential building permission submitted in the reference cited has been sanctioned based on the self-certification given by you as detailed below and subject to conditions mentioned therein

| | | |
| --- | --- | --- |
| A | APPLICANT DETAILS | |
| 1 | Name | Sri GORAK JAGDISH |
| B | PLOT DETAILS | |
| 1 | Plot No | 5 |
| 2 | Survey No | 430/PART,432/PART AND 433/PART |
| 3 | LRS APPLIED IN 2019-2020 | M/DUND/000512/2020 |
| 4 | Street | DOLLAR DREAMS |
| 5 | Village Name | Bowrampet |
| 6 | Locality | DOLLAR DREAMS |






## మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మంగపేట పి ఎ సి ఎస్ మాజీ చైర్మన్ తోట రమేష్..



**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా మంగపేట మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పి ఎ సిఎస్ మాజీ చైర్మన్ తోట రమేష్ ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు మంత్రి సీతక్క వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కాంగ్రెస్ పార్టీలో వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య,మంగపేట మండల పార్టీ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలవడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండ

### పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్ చెరు, ఫిబ్రవరి 18, (పీపుల్స్ న్యూస్) :** నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించి వారికి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలవడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ కాలనీకి చెందిన ప్రసాద్ రావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శస్త్ర చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన మూడు లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి అనుమతి పత్రాలను బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా ప్రసాద్ రావు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## మహిళపై దాడికి పాల్పడిన వ్యక్తికి ఐదు రోజుల జైలు శిక్ష

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 18, (పీపుల్స్ న్యూస్ ) :** మహిళపై దాడికి పాల్పడిన వ్యక్తికి న్యాయస్థానం ఐదు రోజుల జైలు శిక్షను ఖరారు చేసింది. కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ-పెట్టీ కేసులో నిందితుడికి జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....... ఈ నెల 10వ తేదిన రాత్రి 21:00 గంటల సమయంలో, ఆమె సోదరి భర్త అయిన నిందితుడు ఇంతియాజ్, చిన్నపాటి డబ్బు విషయంలో గొడవపడి ఆమె ముఖం , కడుపుపై కొట్టి దాడికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేశారు.కుల్సుంపురా పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన గౌరవనీయ మేజిస్ట్రేట్ స్వామి నిందితుడు నేరానికి పాల్పడినట్లు నిర్ధారించారు. ఈ మేరకు నిందితుడికి ఐదు (05) రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా చేయడంలో ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్ సబ్ ఇన్స్పెక్టర్ నరసింహ , కోర్టు కానిస్టేబుల్ కె. నరేష్ కీలక పాత్ర పోషించారు. పక్కా ఆధారాలతో కేసును కోర్టులో ప్రవేశపెట్టి, త్వరితగతిన నిందితుడికి శిక్ష పడేలా చేయడంలో వీరి వృత్తిపరమైన పనితీరును ఉన్నతాధికారులు అభినందించారు.

## భూపాలపల్లి లో ఘోర రోడ్డు ప్రమాదం

### కమలాపూర్ క్రాస్ వద్ద రెండు బైకులు ఢీ - ఇద్దరు అక్కడికక్కడే మృతి


**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (పీపుల్స్ న్యూస్)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం శివారు కమలాపూర్ క్రాస్ వద్ద బుధవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు బైకులు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గణపురం మండలం కేంద్రానికి చెందిన రెబ్బ శ్రీకాంత్ పని నిమిత్తం వెళ్లి తిరిగి భూపాలపల్లి వైపు ద్విచక్ర వాహనంపై వస్తుండగా భూపాలపల్లి మండలం నర్సింగాపూర్ కు చెందిన గాదే మహేష్ భూపాలపల్లి నుండి నరసింగాపూర్ వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. కాగా భూపాలపల్లి శివారు కమలాపూర్ క్రాస్ వద్ద ఎదురెదురుగా ఇరువురి వాహనాలు బలంగా ఢీకొనడంతో ఇద్దరి తలలకు తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే భూపాలపల్లి ఎస్సై సాంబమూర్తి సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాలను వంద పడకల ఆసుపత్రి కి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందడంతో గణపురం, నరసింగాపూర్ గ్రామాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# ఏఐ సదస్సు మరో రోజు పొడిగింపు.. ఫిబ్రవరి 21 వరకు రోజూ అదనంగా మరో రెండు గంటలు

**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న ఏఐ సదస్సు (ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026)ను మరో రోజు పొడిగిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 20 వరకు సదస్సు జరగాల్సి ఉంది. కానీ, ఫిబ్రవరి 21 వరకు సదస్సును నిర్వహిస్తున్న ట్లు కేంద్ర ఐటీ శాఖ తెలిపింది. అంతే కాదు.. ప్రతి రోజు సాయంత్రం 6.00 గంటల వరకే సదస్సు నిర్వహించేవారు. కానీ, బుధవారం నుంచి రాత్రి 8.00 గంటల వరకు సదస్సు జరుగుతుంది.సదస్సుకు వస్తున్న స్పందన, విజిటర్స్, ఎగ్జిబిటర్స్ నుంచి వచ్చిన వినతులు వంటివి దృష్టిలో ఉంచుకుని షెడ్యూల్‌లో మార్పులు చేశారు. అలాగే సదస్సు జరిగే ప్రదేశం తక్కువ విస్తీర్ణంలో ఉండటం, సందర్శకుల సంఖ్య ఎక్కువ ఉండటంతో వారి సౌలభ్యం కోసం సదస్సు పొడిగింపు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రెండు రోజుల్లోనే సదస్సుకు 2.5 లక్షల మంది హాజరైనట్లు అంచనా. ఇందులో ఎక్కువ మంది 30 ఏళ్లలోపు వాళ్లే ఉన్నారని ఆయన తెలిపారు. మరోవైపు ప్రస్తుతం ఉన్న ఒత్తిడి, రద్దీ దృష్ట్యా సాధారణ పౌరులను ఇప్పుడే సదస్సుకు అనుమతించడం లేదు. నిజానికి గురువారం, ఫిబ్రవరి 19 నుంచి సాధారణ ప్రజలను అనుమతించాలి. కానీ, ఫిబ్రవరి 20, 21 తేదీల్లో మాత్రమే సాధారణ ప్రజలను అనుమతించాలని తాజాగా నిర్ణయించారు. సదస్సుకు హాజర వ్వాలనుకునే ప్రజలు ఆన్‌లైన్‌లో రిజిష్టర్ చేసుకోవాలి.అప్పటివరకు రిజిష్టర్ చేసుకున్న కంపెనీలు, ప్రతినిధులు, టెక్ నిపుణులు, ఇన్వెస్టర్స్‌కు మాత్రమే అనుమతి ఉంటుంది. సదస్సుకు భారీ స్థాయిలో సందర్శకులు, ప్రతినిధులు వస్తుండటంతో కొంత గందరగోళ పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇక.. ఈ సదస్సుకు దాదాపు 45 దేశాలకు చెందిన ఏఐ కంపెనీలు, ప్రతినిధులు, నిపుణులు, మీడియా ప్రతినిధులు హాజరయ్యారు. వేదిక వద్ద 300కుపైగా ప్రత్యేకంగా తీర్చిదిద్దిన పెవిలియన్స్, లైవ్ డెమాన్‌స్ట్రేషన్స్‌ను ఏర్పాటు చేశారు. 600కుపైగా స్టార్టప్‌లు ఇందులో పాల్గొంటున్నాయి. ఈ సదస్సులో ఆస్ట్రేలియా, జపాన్, రష్యా, ఒప్పందాలు కుదిరాయి.




# పిల్లల సోషల్ మీడియా వాడకంపై మరిన్ని ఆంక్షలు.. త్వరలో అమలుచేస్తామన్న ఐటీ మంత్రి

**ఢిల్లీ :** పిల్లలు, యువత సోషల్ మీడియా (ఎస్ఎం) వాడకంపై త్వరలో మరిన్ని ఆంక్షలు విధించే అవకాశం ఉందని కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. వారికి సోషల్ మీడియా వాడకం మరింత సురక్షితంగా ఉండేలా చేయాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ అంశంపై అశ్విని వైష్ణవ్ మంగళ వారం మీడియాతో మాట్లాడారు. యువత ఎస్ఎం వాడకం విషయంలో మరింత నియంత్రణ విధించాల్సిన అవసరం ఉందన్నారు."వయసు ఆధారంగా యూజర్లపై ఆంక్షలు విధించే అంశంపై సోషల్ మీడియా సంస్థలతో ప్రభ ుత్వం నిరంతరం చర్చిస్తోంది. ఈ విషయంలో ఏది సరైంతో ఆలోచి స్తున్నాం. డీప్ ఫేక్ వంటి కొత్త టెక్నాలజీలు యువత సహా వినియోగదారులకు ప్రమాదకరంగా మారాయి. వినియో గదారుల్ని, సమాజాన్ని సోషల్ మీడియా దుష్ప్రభావం నుంచి రక్షించేలా చూడాలి. ఎస ఎం సంస్థలు భారతీయ చట్టాలు, రాజ్యాంగ విలువల్ని పాట ించాలి. ఎస్ఎం విషయంలో దేశంలో ఉన్న ప్రస్తుత చట్టాలు సరిపోవు. చట్టాల్ని మరింత కఠినతరం చేయాలి. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ అయిన నెట్‌ఫ్లిక్స్, యూట్యూబ్, మెటా, ఎక్స్ వంటి సంస్థలు దేశ చట్టాల్ని అనుసరించాలి. ఇప్పటికే డీపీడీపీ యాక్ట్ వంటి చట్టాలు రూపొందించాం. పిల్లలు, యువ తకు ఎస్ఎం వాడకం నియంత్రించే విషయంలో పార్లమెంట్ కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలి. సమాజానికి రక్షణ కల్పించే రూల్స్ తేవాలి" అని అశ్విని వైష్ణవ్ అన్నారు.సోషల్ మీడియా వినియోగం యువతను పక్కదో వపట్టిస్తోందనే ఆరోపణలు ఎప్పటినుంచో ఉన్నాయి. అందులోనూ 18 ఏళ్లలోపు పిల్లలు, యువత వీటిని వాడే విషయంలో నియంత్రణ ఉండాలని తల్లిదండ్రులు, నిపుణులు కోరుతున్నారు. ఈ దిశగానే ప్రభుత్వం చట్టాల్ని మరింత కఠినంగా మార్చబోతున్నట్లు అశ్విని వైష్ణవ్ తెలిపారు.



# మహిళ చెస్ట్‌పై తాకడం, దుస్తులు లాగడం అత్యాచారమే : సుప్రీంకోర్టు

**ఉత్తరప్రదేశ్ :** మహిళ ఒంటిపైనున్న దుస్తులను లాగటం, ఆమె చెస్ట్‌పై తాకడం అత్యాచారమే అవుతుందని సుప్రీ ంకోర్టు స్పష్టంచేసింది. మహిళ దుస్తులు లాగడం, చెస్ట్‌పై తాకడం అత్యాచారం కిందకు రాదంటూ గతంలో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పు తీవ్ర దుమారం రేపింది. దాంతో ఈ కేసును సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకుని విచారణ జరిపింది. నిందితులకు అనుకూలంగా హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేసింది.కాగా, 2021 నవం బర్‌లో ఉత్తరప్రదేశ్‌లోని కస్‌గంజ్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ, తన 11 ఏళ్ల (ఘటన జరిగే నాటికి) కుమార్తెతో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగి వస్తుండగా.. అదే గ్రామానికి చెం దిన ఇద్దరు యువకులు వారిని సమీపించి బాలి కను ఇంటి దగ్గర దింపుతామని ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లారు. మార్గమధ్యలో ఆమెను ఓ కల్వర్టు కిందకు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆమెను అసభ్యంగా తాకారు. దుస్తులు లాగారు. దాంతో బాలిక అరుపులు విని చట్టుపక్కల వాళ్లు అక్కడికి రావడంతో నిందితులు పరారయ్యారు. బాలిక ద్వారా విషయం తెలుసుకున్న కుటుం బస భ్యులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈ కేసుపై విచారణ జరిపిన అలహాబాద్ హైకోర్టు.. మహిళ చెస్ట్‌పై తాకినంత మాత్రాన, దుస్తులు పట్టుకొని లాగినంత మాత్రాన దాన్ని అత్యాచార నేరంగా పరిగణించలేమంటూ కేసును కొట్టివేసింది. ఈ తీ్పుపై తీవ్ర విమర్శలు వచ్చాయి.ఇలాంటి తీర్పు లతో సమాజంలోకి తప్పుడు సందేశం వెళ్లే అవ కాశం ఉందని, సుప్రీంకోర్టు జోక్యం చేసు కోవాలని పలువురు డిమాండ్ చేశారు. దాంతో కేసును సుప్రీంకోర్టు సుమోటోగా విచారణకు తీసుకుంది.ఏమాత్రం వ్యక్తంచేసింది.



# 'ఏది జరుగాలో అది జరిగింది'.. ప్రియురాలి హత్యపై నవ్వుతూ నిందితుడు

**భోపాల్:** ప్రియురాలి హత్యపై నిందితుడు ఎలాంటి పశ్చాత్తాపం చూపలేదు. పైగా ఏది జరుగాలో అది జరిగిందని నవ్వుతూ అన్నాడు. హత్య ఎందుకు చేశావని మీడియా అడగ్గా.. తెలుస ుకోవడం ద్వారా మీరు ఏమి చేస్తారని ఎదురు పశ్నించా డు.స మయం వచ్చినప్పుడు ప్రతిదీ వెల్లడిస్తానని చెప్పాడు. ఫిబ్రవరి 13న మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ద్వాంకపూరి ప్రాంతంలోని ఒక అద్దె ఇంటి నుంచి దుర్వాసన రావ డాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడకు చేరుకుని డోర్ పగులగొట్టి లోపలకు వెళ్లి చూశారు. బెడ్‌పై మహిళ నగ్న మృతదేహాన్ని కనుగొన్నారు.కాగా, ఆ అద్దె ఇంట్లో నివసించే పియూష్ ధమ్నోటియా తన ప్రియు రాలైన 24 ఏళ్ల మహిళను ఫిబ్రవరి 10న తన రూమ్‌కు తీసుకువచ్చాడు. లైంగికంగా కలిసిన తర్వాత పెళ్లి విషయంపై వారిద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన అతడు ఆమె కాళ్లు, చేతులు కట్టేశాడు. అరవకుండా నోటిని టేప్‌తో మూశాడు. ఆమె మెడకు తాడు బిగించి హత్య చేశాడు మరోవైపు ప్రియురాలి హత్య తర్వాత మహారాష్ట్రలోని పన్వేల్‌కు పియూష్ పారిపోయాడు. హోటల్‌లో రూమ్ అద్దెకు తీసుకున్నాడు. ఆత్మలను పిలిచే వీడియోలను యూట్యూబ్‌లో చూశాడు. ప్రియురాలి ఆత్మతో మాట్లాడేందుకు ఆ విధంగా ప్రయత్నించాడు.అయితే నిందితుడు పియూష్ మహారాష్ట్రలో ఉన్నట్లు ఇండోర్ పోలీసులు తెలుసుకున్నారు. అక్కడకు వెళ్లి అతడ్ని అరెస్ట్ చేసి ఇండోర్‌కు తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో అతడు మాట్లాడాడు. ఏది జరుగాలో అది జరిగిందని నవ్వుతూ అన్నాడు. హత్య ఎందుకు చేశావని మీడియా అడగ్గా.. తెలుసుకోవడం ద్వారా మీరు ఏమి చేస్తారని ఎదురు పశ్నించాడు. సమయం వచ్చినప్పుడు ప్రతిదీ వెల్లడిస్తానని చెప్పాడు.కాగా, ప్రియురాలు ఇతర పురుషులతో మాట్లాడినప్పుడల్లా నిందితుడు అభద్రతా భావంతో ఉన్నట్లు తెలిసిందని పోలీస్ అధికారి తెలిపారు. మానసికంగా బాధ పడుతున్నట్లు అతడి ప్రవర్తన ద్వారా తెలుస్తున్నదని అన్నారు. అన్ని ఆధారాలు పరిశీలించిఈ వెల్లడించారు.



# ఎలుగుబంటితో పోరాడి.. భర్తను కాపాడిన భార్య




**భువనేశ్వర్:** భార్యాభర్తలు ఆకుల సేకరణ కోసం అడవిలోకి వెళ్లారు. ఒక ఎలుగుబంటి భర్తపై దాడి చేసింది. అయితే పక్కనే ఉన్న భార్య భయంతో పారిపోలేదు. చేతిలోని ఆయుధంతో ఎలుగుబంటితో పోరాడింది. ప్రాణాలకు తెగించి భర్తను కాపాడింది. గాయపడిన ఎలుగుబంటి అడవిలోకి పారిపోయింది. ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఫిబ్రవరి 17న మిలూ గ్రామానికి చెందిన మాల్డే సోరెన్, అతడి భార్య లిలి సోరెన్ కలిసి ఆకులు సేకరించేందుకు అడవిలోకి వెళ్లారు.కాగా, ఆరు ఎలుగుబంట్ల గుంపు వారికి ఎదురైంది. ఒక ఎలుగుబంటి మాల్డేపై దాడి చేసింది. దీంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. అయితే పక్కనే ఉన్న భార్య లిలి వెంటనే అప్రమత్తమైంది. ఏమాత్రం భయపడకుండా చేతిలో ఉన్న గొడ్డలితో ఎలుగుబంటిపై పోరాడింది. దాని బారి నుంచి భర్తను కాపాడింది.

గాయపడిన ఎలుగుబంటి అడవిలోకి పారిపోయింది.మరోవైపు ఎలుగుబంటి దాడిలో తీవ్రంగా గాయపడిన భర్త మాల్డేను తొలుత స్థానిక ఆసుపత్రికి భార్య తీసుకెళ్లింది. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం కియోంఝర్ జిల్లాలోని ఆసుపత్రికి అతడ్ని తరలించారు. స్థానిక అటవీశాఖ అధికారి ఈ సంఘటనను ధృవీకరించారు.

# రైల్వే స్టేషన్‌పై డెకొరేటివ్ డ్రోమ్.. నమాజ్ చేసిన ముస్లింలు.. రాత్రికిరాత్రే తొలగింపు



**ఉత్తర ప్రదేశ్ :** ఉత్తర ప్రదేశ్, గోరఖ్‌పూర్ పరిధిలో వివాదాదస్పద ఘటన జరిగింది. పిప్రాయిచ్ రైల్వే స్టేషన్ పైభాగంలో మధ్యలో ఒక డెకొరేటివ్ డ్రోమ్ ఏర్పాటైంది. పైగా.. అది గ్రీన్ కలర్‌లో ఉండటంతో కొంతమంది ముస్లింలు దాని కింద నమాజ్ చేయడం ప్రారంభించారు. దీంతో ఈ అంశంపై స్తానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. చివరకు ఈ అంశం వివాదాదస్పదంగా మారింది.గోరఖ్‌పూర్ కంటోన్మెంట్-పనియాహ్వా మధ్య రైల్వే లైన్ డబ్లింగ్ పనులు జరుగుతున్నాయి. చాలా చోట్ల స్టేషన్ బిల్డింగ్స్, ప్లాట్‌ఫామ్స్ వంటివి కూల్చేసి, కొత్తవి కడుతున్నారు. దీనిలో భాగంగా వారణాసి డివిజన్, పిప్రాయిచ్ స్టేషన్ పరిధిలో పాత బిల్డింగ్ కూల్చి, కొత్తగా ఒక బిల్డింగ్ కడుతున్నారు. ఈ బిల్డింగ్‌పై అలంకరణ కోసం ఒక డోమ్‌లాంటి నిర్మాణం చేపట్టారు. దీని పైభాగంలో గ్రీన్ కలర్‌లో షీట్ ఏర్పాటు చేశారు. దీంతో ఇది చూడటానికి అచ్చం మసీద్‌లాగా కనిపించింది. అంతే.. ఇటీవల కొందరు దీని కింద నమాజ్ చేయడం ప్రారంభించారు. దీనిపై స్థానికులు కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. రైల్వే అధికారులకు ఫిర్యాదు చేశారు.మీడియాలో వార్తలు రావడం, స్థానికులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో రైల్వే అధికారులు వేగంగా స్పందించారు. రాత్రిపూట ఆ డోమ్ తొలగించారు.

దీంతో వివాదం దాదాపు సద్దుమణిగింది. అయితే, అసలు ఇక్కడ మసీదుపైన ఉండే డోమ్ లాంటి నిర్మాణం చేపట్టింది ఎవరు.. దీనికి అనుమతులిచ్చింది ఎవరు అనే అంశంపై అధికారులు విచారణ జరుపుతున్నారు.

# పాత్రలో ఇరుక్కున్న బాలుడి తల.. తర్వాత ఏం జరిగిందంటే



**ముంబై:** మూడేళ్ల బాలుడు ఆడుకుంటూ అల్యూమినియం పాత్ర తలపై పెట్టుకున్నాడు. ఆ పాత్రలోకి తల దూరి రాకపోవడంతో ఊపిరి ఆడక ఆ చిన్నారి ఏడ్వసాగాడు. ఆందోళన చెందిన తల్లిదండ్రులు పలు హాస్పిటల్స్‌కు తీసుకెళ్లగా నిరాకరించారు.చివరకు ఒక డాక్టర్ ముందుకు వచ్చారు. ప్లంబర్ సహాయంతో ఆ పాత్రను కట్ చేయించారు. మహారాష్ట్రలోని జల్గావ్‌లో ఈ సంఘటన జరిగింది. ఫిబ్రవరి 10న మూడేళ్ల బాలుడు ఇంట్లో ఆడుకున్నాడు. అల్యూమినియం పాత్రను తలపై కిరీటం మాదిరిగా పెట్టుకున్నాడు.కాగా, ఆ బాలుడి తల ఆ పాత్రలో ఇరుక్కుపోయింది. మెడ చుట్టూ అది బిగుసుకున్నది. దీంతో బాబుకు శ్వాస తీసుకోవడం కష్టమైంది. ఆ బాలుడు బిగ్గరగా ఏడవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. పలు ఆసుపత్రులకు తీసుకెళ్లారు. అయితే బాలుడికి ప్రమాదం జరుగుతుందని భావించి పాత్రను కట్ చేసేందుకు వారు నిరాకరించారు.మరోవైపు ఒక హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ మినాజ్ పటేల్ ఆ బాలుడ్ని కాపాడేందుకు ముందుకు వచ్చారు. ప్లంబర్ ఖలీద్ షేక్‌ను రప్పించారు. ఆసుపత్రి సిబ్బంది సహాయంతో కట్టర్‌తో ఆ ప్రాతను కట్ చేసేందుకు ప్రయత్నించారు.

అయితే బాలుడికి ప్రమాదం జరుగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా పీయూసీ షీట్, తడి గుడ్డను ఉపయోగించారు. ప్లంబర్ ఖలీద్ షేక్ ఆ పాత్రను జాగ్రత్తగా కట్ చేశాడు. చివరకు అందులో ఇరుక్కున్న ఆ బాలుడి తలను సురక్షితంగా బయటకు తీశారు. దీంతో బాలుడి తల్లిదండ్రులు ఊరట చెందారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# ప్రతీ ఉదయం నాలుగు గింజలు నోట్లో వేసుకోండి, ఆ సమస్యలన్నీ పరార్



గుమ్మడి గింజలు. వీటిలో ఎన్నో పోషకాలు ఉన్నాయి. వీటి ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. వీటిని రోజు వారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. గుమ్మడి గింజల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. గుమ్మడి గింజలు మొక్క ఆధారిత ప్రోటీన్ ను మనకు అందిస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల వెన్నెముక బలంగా తయారవ్వడంతో పాటు కండరాల మరమ్మత్తు కూడా సక్రమంగా జరుగుతుంది. అయితే వీటిని అధికంగా తీసుకుంటే మాత్రం కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. వీటిని ఎక్కువగా ఎవరు తినకూడదు వంటి విషయాలపై నిపుణలు స్పష్టత ఇస్తున్నారు.గుమ్మడికాయ గింజలు అనేక ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన పోష కాలను ఇచ్చే మంచి ఆహారం. ఇక గుమ్మడి గింజలను నేరుగా స్నాక్స్ గా తినవచ్చు. సలాడ్లలో కూడా వీటిని కలుపుకొని తీసు కోవచ్చు. ఇక సూప్ లలో కూడా గుమ్మడి గింజలు వేసు కొని తినవచ్చు. స్మూతీస్ లో కూడా గుమ్మడి గింజలను తీసుకోవచ్చు. గుమ్మడి గింజలను రోజు ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల గుమ్మడి గింజల్లో ఉండే పోషకాలు మన శరీర ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. గుమ్మడి గింజలలో సంవృద్ధిగా ఉండే పోషకాలు ఇవే గుమ్మడి గింజలలో మోనో అన్ శాచ్యురేటెడ్, పాలి అన్ శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. విటమిన్ కే, విటమిన్ ఈ, విటమిన్ బి కాంప్లెక్స్ గుమ్మడి గింజలలో లభిస్తాయి. మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, కాపర్ వంటి ఖనిజాలు గుమ్మడి గింజల్లో సమృద్ధిగా ఉంటాయి. గుమ్మడి గింజలు శరీరాన్ని ఆక్సికరణ ఒత్తిడి నుంచి రక్షించే యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి.

ఇక ఇన్ని పోషకాలు ఉన్న గుమ్మడి గింజలను మనం ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన రోగనిరోధక శక్తిని పెంచుతాయి. గుమ్మడి గింజల్లో ఉండే జింక్, మెగ్నీషియం మెదడు ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. గుమ్మడి గింజల్లోని ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం మెలటోనిన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఇది మంచి నిద్రకు ఉపకరిస్తుంది. గుమ్మడి గింజలు ఎక్కువ సేపు మన ఆకలిని తీర్చడానికి దోహదం చేస్తాయి. మన బరువును నియంత్రించడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. గుమ్మడి గింజలు ఒమెగా 3 ఫ్యాటీ ఆమ్లాలను కలిగి ఉంటాయి. ఈ కొవ్వులు కీళ్లను దృఢంగా చేయడంతో పాటు వాపు, నొప్పి వంటి సమస్యలను కూడా తగ్గిస్తాయి. కనుక నడుము నొప్పితో బాధపడే వారు ఈ గింజలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అయితే గుమ్మడి గింజలను అలర్జీలు ఉన్నవారు, బీపీ ఉన్నవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, జీర్ణ సమస్యలు ఉన్నవారు, కొన్ని రకాల మందులు వాడేవారు తీసుకోకూడదు.


# హైదరాబాద్ లో బెస్ట్ స్పాట్స్, ఇక్కడ తినకపోతే లైఫ్ వేస్ట్



రంజాన్ నెల ప్రారంభమవుతూనే హైదరాబాద్ నగరం ప్రత్యేక వంటకమైన హలీమ్ సువాసనతో ముంచెత్తుతోంది. ఉపవాస విరమణ సమయంలో శరీరానికి శక్తినిచ్చే ఆహారంగా గుర్తింపు పొందిన హలీమ్, ఇప్పుడు నగర ఆహార సంస్కృతిలో ఒక ప్రతీకగా మారింది. గోధుమలు, మటన్, నెయ్యి, పలు రకాల మసాలాలతో గంటల తరబడి మగ్గించి తయారు చేసే ఈ వంటకం రంజాన్ కాలంలో అత్యధికంగా అమ్ముడవుతోంది. పాతబస్తీ నుంచి నూతన నగర ప్రాంతాల వరకు ప్రతి చోటా హలీమ్ స్టాళ్లు సందడి చేస్తున్నాయి. మరి హైదరాబాద్ లో బెస్ట్ హలీమ్ దొరికే ప్రాంతాలు లిస్ట్ ఒకసారి లుక్కేద్దాం. హైదరాబాద్‌లో హలీమ్ అంటే ముందుగా గుర్తుకు వచ్చే పేరు,ాఅర్ఘు ఎశీబంవ. జియోగ్రాఫికల్ ఇండికేషన్ ట్యాగ్ పొందిన హలీమ్‌తో ఈ బ్రాండ్ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. మటన్ సాఫ్ట్‌గా కరిగేలా ఉండటం, రిచ్ టెక్స్చర్, సమతుల్య మసాలా రుచి ఈ హలీమ్ ప్రత్యేకతలుగా వినియోగదారులు పేర్కొంటున్నారు. రంజాన్ సందర్భంగా ఇక్కడ భారీ రద్దీ కనిపిస్తోంది.మసాబ్ ట్యాంక్ ప్రాంతంలో ఉన్న ఝుటవ 555 లైట్ టెక్స్చర్‌తో, తక్కువ ఆయిల్‌తో హలీమ్ అందిస్తోంది. కుటుంబాలతో వచ్చే వారికి అనువుగా ఉండే రుచి కారణంగా ఇది ప్రత్యేక ఆదరణ పొందుతోంది.ప్రీమియం శైలిలో హలీమ్ అందిస్తోంది. మిడియం స్పైస్, స్మూత్ కన్సిస్టెన్సీ ఈ వంటకానికి ప్రత్యేకత. రంజాన్ సందర్భంగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వినియోగదారులకు సేవలందిస్తున్నారు. పాతబస్తీ ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన సంప్రదాయ మసాలా రుచితో హలీమ్ అందిస్తోంది. నెయ్యి ఫ్లేవర్, గాఢమైన మసాలా మోతాదు ఈ వంటకాన్ని స్థానికులకు మరింత దగ్గర చేసింది.కూడా రంజాన్ సమయంలో హలీమ్‌కు ప్రసిద్ధి చెందింది. సంప్రదాయ హైదరాబాదీ స్టైల్‌లో, గట్టి మసాలా రుచితో హలీమ్ అందిస్తూ పాతబస్తీ వాతావరణాన్ని ప్రతిబింబిస్తోంది. ఉపవాస విరమణ తర్వాత ఇక్కడ భారీగా వినియోగదారులు తరలి వస్తున్నారు. కూడా హలీమ్ ప్రియులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. మటన్ పీసులు బాగా కలిసిపోయిన సాఫ్ట్ టెక్స్చర్, సమతుల్య మసాలా రుచి ఈ వంటకానికి ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. రంజాన్ కాలంలో ఇక్కడ కూడా గణనీయమైన రద్దీ కనిపిస్తోంది.

మొత్తం మీద రంజాన్ సందర్భంగా హైదరాబాద్‌లో హలీమ్ విక్రయాలు గణనీయంగా పెరుగుతున్నాయి. ప్రతి ప్రాంతానికి అనుగుణంగా రుచుల్లో స్వల్ప మార్పులు చేసుకుంటూ రెస్టారెంట్లు వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయి. రంజాన్ నెలంతా నగరంలో హలీమ్ సందడి కొనసాగనుందని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి.

# ఆన్‌లైన్‌లో హోటల్ బుక్ చేస్తున్నారా ఈ జాగ్రత్తలు తప్పనిసరి..




ఈ రోజుల్లో ప్రయాణాలకు సంబంధించిన చాలా పనులు ఆన్‌లైన్‌లోనే పూర్తవుతున్నాయి. హోటల్ గదిని బుక్ చేయడం కూడా స్మార్ట్‌ఫోన్ ద్వారా సులభంగా చేయగలుగుతున్నాం. ఇది ప్రయాణాన్ని సులభతరం చేసినప్పటికీ, కొన్ని ప్రమాదాలను కూడా కలిగిస్తోంది. సైబర్ నేరస్థులు నకిలీ వెబ్‌సైట్లు, ఫేక్ ఆఫర్లతో వినియోగదారులను మోసం చేసి డబ్బును దోచుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి, ఆన్‌లైన్‌లో హోటల్ బుక్ చేసుకునే ముందు కొన్ని ముఖ్యమైన విషయాలను తప్పనిసరిగా గుర్తుంచుకోవాలి.హోటల్ వెబ్‌సైట్‌లో కనిపించే ఫొటోలు చాలా ఆకర్షణీయంగా ఉంటాయి. అందుకే, హోటల్ వెబ్‌సైట్‌లో ఉన్న ఫొటోలతో పాటు, ఇతర కస్టమర్లు అప్‌లోడ్ చేసిన నిజమైన ఫొటోలు, రివ్యూలను కూడా పరిశీలించాలి. దీనివల్ల హోటల్ అసలు పరిస్థితి గురించి స్పష్టమైన అవగాహన వస్తుంది.చాలామంది బుకింగ్ చేసేటప్పుడు నిబంధనలు, షరతులు చదవకుండా ముందుకు వెళ్తారు. కానీ చెక్-ఇన్, చెక్-అవుట్ సమయాలు, రద్దు విధానం, రీఫండ్ నిబంధనలు, అల్పాహారం లేదా ఇతర సౌకర్యాలు ఉన్నాయా లేదా అన్న విషయాలను ముందుగానే తెలుసుకోవాలి. లేదంటే తర్వాత అదనపు చార్జీలు చెల్లించాల్సి రావచ్చు.సౌకర్యాలు తెలుసుకోండి..కొన్ని హోటళ్లు అల్పాహారం లేదా ఇతర సేవలకు అదనంగా ఛార్జీలు వసూలు చేస్తాయి. కాబట్టి బుకింగ్ చేసే ముందు మొత్తం ధరలో ఏ సేవలు ఉన్నాయో స్పష్టంగా తెలుసుకోవాలి.హోటల్ గురించి నిజమైన సమాచారం తెలుసుకోవాలంటే.. కనీసం 5 నుంచి 10 వరకు కస్టమర్ రివ్యూలను చదవాలి. పాజిటివ్, నెగటివ్ రివ్యూలు రెండింటినీ పరిశీలించడం ద్వారా సరైన నిర్ణయం తీసుకోవచ్చు.ధరలను పోల్చండి..మొదట కనిపించిన వెబ్‌సైట్‌లోనే బుకింగ్ చేయకుండా.. కనీసం రెండు లేదా మూడు ప్రసిద్ధ వెబ్‌సైట్లలో ధరలను పోల్చాలి. అలాగే హోటల్ అధికారిక వెబ్‌సైట్‌లో కూడా ధరను చెక్ చేయడం మంచిది.క్రెడిట్ కార్డ్ వాడండి..ఆన్‌లైన్‌లో చెల్లింపులు చేసే సమయంలో క్రెడిట్ కార్డ్ ఉపయోగించడం సురక్షితం. మోసం జరిగిన సందర్భంలో క్రెడిట్ కార్డ్ ద్వారా రీఫండ్ పొందడం లేదా ట్రాన్సాక్షన్‌ను బ్లాక్ చేయడం సులభం.భద్రత ముఖ్యం..ఆన్‌లైన్‌లో హోటల్ బుకింగ్ చేయడం సులభమైన ప్రక్రియ అయినప్పటికీ, జాగ్రత్తగా వ్యవహరించడం చాలా ముఖ్యం. సరైన సమాచారం తెలుసుకుని, నమ్మకమైన వెబ్‌సైట్లలో మాత్రమే బుకింగ్ చేస్తే మోసాల నుంచి దూరంగా ఉండవచ్చు.

# మెరిసే చర్మం కోసం.. ఈ ఆహారాలను మీ డైట్‌లో చేర్చండి..



ప్రతి ఒక్కరూ తమ చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉండాలని కోరుకుంటారు. వయసు పెరిగే కొద్దీ చర్మంపై సహజ కాంతి తగ్గడం సహజమే. చాలా మంది దీనికి పరిష్కారంగా ఖరీదైన క్రీములు, సౌందర్య ఉత్పత్తులను ఉపయోగిస్తారు. అయితే ఇవి తాత్కాలిక ఫలితాలను మాత్రమే ఇస్తాయి. నిజానికి, ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా చర్మానికి సహజమైన మెరుపును అందించవచ్చు. చర్మ ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, తగినంత నీరు అందేలా చూసుకుంటే చర్మం సహజంగా మెరిసిపోతుంది.విటమిన్ జ చర్మానికి చాలా ముఖ్యమైన పోషకం. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మాన్ని బిగుతుగా, కాంతివంతంగా ఉంచుతుంది. అలాగే పిగ్మెంటేషన్ తగ్గించడంలో సహాయపడుతుంది. నారింజ, కివి, బొప్పాయి, స్ట్రాబెర్రీ, బేరి వంటి పండ్లు తీసుకోవడం మంచిది.డ్రై ఫ్రూట్స్..బాదం, వాల్‌నట్, అవిసె గింజలు, చియా గింజలు వంటి వాటిలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ జు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని మృదువుగా ఉంచి పొడిబారకుండా కాపాడతాయి.ఆకుకూరలు..పాలకూర, మెంతికూర, బ్రోకలీ వంటి ఆకుకూరల్లో ఐరన్, ఫోలేట్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరచి చర్మానికి సహజమైన కాంతిని అందిస్తాయి.

చిలగడదుంప..చిలగడదుంపలో ఉండే విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని లోపలి నుంచి పోషిస్తాయి. ఇవి ముడతలను తగ్గించడంలో సహాయపడతాయి.దానిమ్మ..దానిమ్మ చర్మ ఆరోగ్యానికి చాలా ఉపయోగకరం. ఇది చర్మ కణాలను రక్షించి చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుంది. ఫైన్ లైన్స్, ముడతలు తగ్గించడంలో సహాయపడుతుంది.బొప్పాయి..బొప్పాయిలో ఉండే ఎంజైమ్‌లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

నీరు అధికంగా ఉండే ఆహారాలు..దోసకాయ, పుచ్చకాయ వంటి వాటిలో నీరు ఎక్కువగా ఉంటుంది. ఇవి చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి. పెరుగు వంటి ప్రోబయోటిక్ ఆహారాలు జీర్ణక్రియను మెరుగుపరచి మొటిమలను తగ్గించడంలో సహాయపడతాయి.

చర్మం మెరిసిపోవాలంటే కేవలం క్రీములు వాడటం మాత్రమే సరిపోదు. సరైన ఆహారం, తగినంత నీరు, ఆరోగ్యకరమైన జీవనశైలి చాలా ముఖ్యం. రోజూ పోషకాలు అధికంగా ఉన్న ఆహారం తీసుకుంటే మీ చర్మం సహజంగా కాంతివంతంగా, ఆరోగ్యంగా మారుతుంది.

# అద్దె ఇంట్లో ఉండేవారు కచ్చితంగా ఈ వాస్తు నియమాలు పాటించాలి




సొంతింట్లో ఉంటున్నా, అద్దె ఇంట్లో ఉంటున్నా వాస్తును అనుసరించడం ముఖ్యం. ఎవరికైనా ఇది వర్తిస్తుంది. పట్టణాల్లో చాలామంది అద్దె ఇళ్లల్లోనే నివసిస్తుంటారు. కాబట్టి వారు కూడా వాస్తును అనుసరించాలి. వాస్తు దోషాలు ఉన్నాయో లేదో చూసుకొని అద్దె ఇంట్లోకి దిగాలి. వాస్తు బాగుంటే కుటుంబ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. వాస్తు గురించి ఇంటి యజమానులతో మాట్లాడండి. తెలిసిన నిపుణులను తీసుకువచ్చి చూపించుకొని అద్దె ఇంట్లోకి మారాలి. ఏవైనా దోషాలుంటే చిన్న చిన్న మార్పుల ద్వారా సవరించుకోవచ్చు.ఇంటి ప్రధాన ద్వారం వద్ద స్వస్తిక గుర్తు గీయాలి.అలాగే మధ్యలో ఓం చిహ్నాన్ని ఉంచాలి.ఇవి రెండూ ప్రతికూల శక్తిని ఇంట్లోకి ప్రవేశించకుండా అడ్డుకుంటాయి.ఇంటికి వచ్చే అతిథులతో సంబంధాలు దీనివల్ల మెరుగుపడతాయి.ప్రతికూలతను కళ్లు ఉప్పు బాగా తగ్గిస్తుంది.ఒక గాజు గిన్నెలో రాతి ఉప్పు నింపి ఉత్తరం లేదా ఈశాన్య దిశలో ఉంచాలి.ఇది ఆర్థికంగా ఎదురవుతున్న అడ్డంకులను తొలగిస్తుంది.గది వాతావరణం బాగుండేలా చూస్తుంది.ప్రతి 15 రోజులకు ఒకసారి, లేదంటే వారానికోసారి ఉప్పును మారుస్తుండండి.ఈశాన్యం మూల తేలికగా ఉండాలి. బరువు ఉండకూడదు.బరువుంటే మానసిక ఒత్తిడి పెరుగుతుంది. అనారోగ్యం కలుగుతుంది.ఈశాన్యంలో నీటితో నిండిన కలశం లేదంటే గంగాజలం లాంటివి ఉంచాలి.బెడ్ రూంలో మనం నిద్రించే మంచం దిశ కూడా చాలా ముఖ్యం.తల తూర్పు వైపు లేదంటే దక్షిణం వైపు ఉండాలి.నైరుతి మూలలో మంచాన్ని ఉంచితే స్థిరత్వం వస్తుంది.నైరుతిలో బరువుంటే అల్మారా ఉంచడంద్వారా సమతులత్య తేవొచ్చు.ఇలాంటి చిన్న చిన్న మార్పులు వాస్తు దోషాలను తొలగిస్తాయి.నిర్మాణ మార్పులు లేకుండా,
భారీ ఖర్చులు లేకుండా
వీటిని పాటిస్తే చాలు.

# గ్రామ, పట్టణాల అభివృద్ధి లక్ష్యం కావాలి !

గ్రామాలు, పట్టణాల ఎన్నికలు పూర్తిక ఆవడంతో ఇక అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి సాగించే బాధ్యత సిఎం రేవంత్‌పై ఉంది. ఎన్నికల్లో ఎన్ని రాజకీయాలు చేసినా, అభివృద్ధి విషయంలో సమన్వయంతో అందరినీ కలుపుకుని పోవాల్సి ఉంటుంది. రానున్నది వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాల్సి ఉంది. మంచినీరు, పారిశుద్యం లాంటి సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గ్రామస్థాయిలో అవినీతి విపరీతంగా ఉంది. పంచాయితీ వ్యవహారాలను, మున్సిపల్ వ్యవహారాలను పారదర్శకంగా సాగించాలి. పూర్తిస్థాయి కంప్యూటీకరణతో పనులను వేగంగా జరిగేలా చూడాలి. ఎందుకంటే అవినీతిరహిత, పారదర్శక పాలన అన్నది గ్రామాల నుంచే ప్రారంభం కావాలి. మున్సిపాలిటీల్లో కూడా పారదర్శక విధానాలకు పెద్దపీట వేయాలి. మంచినీరు, పారిశుధ్య పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. నిధుల విడుదలలో కూడా రాజకీయాలు లేకుండా చూడాలి. గ్రామాభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర అత్యంత కీలకం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు, మున్సిపల్ ఛైర్మన్లకు పాలనా పరమైన అవగాహన కల్పించాలి. ఇప్పటికే పంచాయతీల సర్పంచ్‌లకు విడతల వారీగా శిక్షణ అందిస్తున్నారు. మున్సిపల్ ఛైర్మన్లకు, వైఎస్ ఛైర్మన్లకు కూడా శిక్షణ అందించాలని సిఎం నిర్ణయించారు. అందువల్ల పాలనా పరంగా ప్రజలకు సేవ చేసేలా శిక్షణ ఇవ్వాలి. చేయిచాపే విధానాలకు స్వస్తిపలకాలి. ఈ విషయంలో వారికి కఠినమైన ఆదేశాలు ఇవ్వాలి. పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సవివరంగా మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్పంచ్‌లు గ్రామంలో జరుగుతున్న ప్రతీ



అభివృద్ధి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. ఇకపోతే కొత్తగా కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గాలకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇచ్చిన హామీలను నెరవేర్చడం సవాల్‌గా మారనుంది. పట్టణాల్లో ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు కంపుకొడుతున్నాయి. అనేక వార్డుల్లో తాగునీటి సమస్యల నెలకొన్నది. విలీన గ్రామాలు, శివారు పల్లెల్లో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. మున్సిపాలిటీల్లో పాలన గాడి తప్పింది. మౌలిక సదుపాయాలను కల్పించడంలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమైంది. మరోపక్క పట్టణాలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపడుతున్నా, పట్టణ ప్రణాళికశాఖ అడ్డుకోలేకపోతున్నది. పట్టణంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనా, పనులు ప్రారంభంకాక పోవటంతో అభివృద్ధికి



నోచుకోవడంలేదు. మరోపక్క పారిశుద్ధ్య నిర్వహణ పనులు సక్రమంగా చేపట్టడం లేదు. ఇన్ని సమస్యలు, సవాళ్ల మధ్య కొత్త పాలకవర్గం బోధన్ మున్సిపాలిటీలో పాలనా పగ్గాలు చేపట్టింది. వీధి కుక్కల బెడద గ్రామాలు మొదలు, పట్టణ్నాల వరకు ఉంది. కోతుల సమస్య అత్యంత దారుణంగా ఉంది. వీటి నివారణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. లేకుంటే ఇదో పెద్ద సమస్యలగా పరిణమించడం ఖాయం. దోమలు విజృంభిస్తున్నాయి. దీనికితోడు అంటువ్యాధుల బెడద ఉంది. మిషన్ భగీరథ పేరుతో ఊదరగొట్టినా పాత మంచినీటి పథకాలకే కొత్తగా పేరు పెట్టారు. ఎక్కడా సక్రమంగా మంచినీటి వ్యవస్థ లేకుండా పోయింది. తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో పలు పట్టణాల్లో కొత్తగా వెలసిన శివారు కాలనీలకు తాగునీరు అందడంలేదు. తరచుగా తాగునీటి పైప్‌లైన్లు పగిలిపోతున్నాయి. తాగునీటి లీకేజీలను అరికట్టడం మున్సిపాలిటీలకి సమస్యగా మారింది. ఈ దశలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం 'అమృత్ 2.0' పథకం కింద పనులు చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాల్సి ఉంటుంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఈ పనులు నత్తనడకన జరుగుతున్నాయి. వచ్చే వేసవినాటికి తాగునీటి పైప్‌లైన్ల ఏర్పాటు పూర్తిచేయాల్సిన బాధ్యత కొత్త పాలకవర్గంపై ఉంది. పెద్ద గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చారు. పలు శివారు గ్రామాలను కలిపేసారు. మున్సిపాలిటీలో పదేండ్ల క్రితం చుట్టుపక్కల ఉన్న గ్రామాలు విలీనమయ్యాయి. అక్కడి ప్రజలపై పన్నుల భారం పెరిగిందే తప్ప, అందుకు తగిన అభివృద్ధి పనులు చేపట్టడంలేదు. ముఖ్యంగా పట్టణ శివారుల్లోని కాలనీలు కనీసం రోడ్లు, డ్రైనేజీలకు నోచుకోవడం లేదు. శ్మశాన వాటికల సమస్య తీవ్రంగా ఉంది. పట్టణాల్లో కొన్నిచోట్ల దాతల సహకారంతో పునర్నిర్మించినా వందలవేల సంఖ్యలో శ్మశాన వాటికలు అధ్వాన్నంగా ఉన్నాయి. ఇకపోతే ఇంటింటికీ చెత్త సేకరణ రోజు విడిచి రోజు జరుగు తున్నప్పటికీ, ఈ సేకరణ సక్రమంగా జరగడంలేదు. పారిశుధ్య కార్మికుల కొరత, సరిపడా చెత్త వాహనాలు లేకపోవడం ఇందుకు కారణం. పెద్ద రోడ్లను శుభ్రపరిచే స్వీపింగ్ మెషిన్లను రంగంలోకి దింపాల్సి ఉంది. ఓపెన్ డ్రెయినేజీల కారణంగా అనేక పట్టణాల్లోని వార్డుల్లో దుర్గంధం వ్యాపిస్తున్నది. నీటి సరఫరా వ్యవస్థ సక్రమంగా లేదు. మిషన్ భగీరథ పైప్‌లైన్లు సరైన నిర్వహణలేక తరచూ లీకేజీలు అవుతున్నాయి. వార్డుల్లో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నా పట్టించుకునే నాథుడేలేడు. దోమల బెడద తీవ్రంగా ఉంది. ఫాగింగ్ జాడనే లేదు. ఈ సమస్యలన్నీ ఇప్పటికిప్పుడు వచ్చినవి కావు. ఏళ్లుగా రాజ్యమేలుతున్నాయి. సరైన పద్ధతిలో పరిష్కారం చేయలేదు. వీటిని పరిశీలించి పరిష్కరించడం ద్వారా సిఎం రేవంత్ రెడ్డి మేలైన పాలనకు బాటలు వేయాలి.

# దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ మిలాఖత్

**తరచూ వారితో సమావేశం అవుతున్నారు**


**విదేశీ పర్యటనల్లో ఇదే జరుగుతోంది**

**కేంద్రమంత్రి కిరణ్ రిజజు సంచలన వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి18:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత , లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్‌గాంధీకి భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. విదేశీ పర్యటనల సమయంలో విపక్షనేత వేర్పాటువాదులు, మావోయిస్టులు, అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడిదారుడు జార్జిసోరస్ లాంటి వ్యక్తులతో సమావేశమవు తున్నారని అన్నారు. దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపే ఆయన జాతీయ భద్రతకు చాలా ప్రమాదక రమని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షాలు సిద్ధమవడంపై కూడా రిజిజు మాట్లాడారు. ప్రతిపక్షాలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్‌గాంధీ వారి వ్యాఖ్యలతో చర్చలకు అంతరాయం కలిగిస్తారని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూ ఆయనలాంటి ప్రతిపక్ష నేతను చూడలేదని రిజిజు విమర్శించారు. పార్లమెంట్ సమావేశాలు జరగనీయకూడదనే ఉద్దేశంతో కాగితాలు విసిరేయడం, నినాదాలు చేస్తూ వాకౌట్ చేయడం వంటి చిన్న పిల్లల చర్యలు చేస్తుంటారని అసహనం వ్యక్తంచేశారు. రాహుల్‌గాంధీ ఇలా సభకు అంతరాయం కలిగించడంవల్ల ప్రజల సమస్యల గురించి మాట్లాడాలనుకునే వారికి అవకాశం దక్కట్లేదని చెప్పారు. అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని, జాతీయ ప్రయోజనాలతో రాజీ పడుతోందని ఇటీవల లోక్‌సభలో రాహుల్ ఆరోపించారు. అయితే రాహుల్ తన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని బీజేపీ పార్లమెంట్ సభ్యుడు నిషికాంత్ దూబే విమర్శించారు. ఫిబ్రవరి 12న లోక్‌సభ లో రాహుల్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాహుల్ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయ కుండా జీవితకాల నిషేధం విధించాలని కోరారు. ఈ నేపథ్యంలో రాహుల్‌పై కిరణ్ రిజిజు తాజా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# యూట్యూబ్ వీడియో ప్లాట్‌ఫామ్‌లో సాంకేతిక సమస్య




**పలుదేశాల్లో వీడియో ప్లేకు అంతరాయం**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి18:** ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ సేవల్లో అంతరాయం నెలకొంది. మంగళవారం రాత్రి నుంచి ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్ సేవలు నిలిచిపోయాయి. మొబైల్, కంప్యూటర్లలో యూట్యూబ్ ఓపెన్ చేస్తుంటే ఎర్రర్ అని చూపిస్తోంది. కొంతమందికి యూట్యూబ్ వీడియోలు లోడ్ కావడం లేదు. దీంతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అమెరికాలోనే మూడు లక్షలకు పైగా యూజర్లు డౌన్ డిటెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అవుట్‌టేజ్ ట్రాకింగ్ సైట్ డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. ఈ సమస్య మంగళవారం రాత్రి 8 గంటలకు అమెరికాలో మొదలైంది. తమ వెబ్‌సైట్‌కు అమెరికాలో 3,20,000 కంటే ఎక్కువ మంది ఫిర్యాదు చేశారు. ఇండియా నుంచి కూడా 18 వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయి. వీడియోలు ప్లే కావడం లేదని, సెర్చ్ రిజల్ట్ కనిపించడం లేదని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. యూట్యూబ్ సాంకేతిక సమస్యలపై ఆ సంస్థ యాజమాన్యం స్పందించింది. స్ట్రీమింగ్‌లో సమస్యలు ఎదురవుతున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని తెలిపింది. సమస్యయ పరిష్కారం కోసం పనిచేస్తున్నామని పేర్కొంది.

# యాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం





**• స్వస్తివాచనంతో ఉత్సవాలకు శ్రీకారం**

**యాదగిరిగుట్ట,ఫిబ్రవరి18:** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మూలవర్యుల అనుమతితో నిజాభిషేకం, విశ్వక్సేనారాధన, జలపూజ, పుట్టమట్టిలో నవధాన్యాలు నాటడంతోపాటు స్వస్తివాచనం వంటి వైదృశ్య కార్యక్రమాలతో బుధవారం బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు, అధికారులు శ్రీకారం చుట్టారు. ఉదయం 10 గంటలకు స్వస్తివాచన ఘట్టాన్ని ప్రారంభించారు. సకల దేవకోటిని ఉత్సవాలకు విచ్చేసి సర్వలోకాలకు క్షేమాన్ని కలిగించమని వేడుకునే కార్యక్రమం పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం జరిపారు. తొలి పూజల్లో కలెక్టర్ హనుమంతరావు, ఆలయ ఆనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ఈ నెల 28 వ తేదీ వరకు జరుగనున్నాయి. 24న స్వామివారి ఎదుర్కోలు, 25న తిరుకల్యాణం, 28న అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకనున్నారు. ఉత్సవాల సందర్భంగా నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమం, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధికారు రద్దు చేశారు.బ్రహ్మోత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం 18 న స్వస్తి వాచనం, విష్వక్సేన ఆరాధన, సాయంత్రం మత్స్యగ్రహణం, అంకురార్పణ ఉంటుంది. 19న ఉదయం 11 గంటలకు ధ్వజారోహణం, సాయంత్రం భేరి పూజ చేపడతారు. ఫిబ్రవరి 20 న ఉదయం మత్సావతార అలంకారం, సాయంత్రం శేష వాహన సేవ వేదపారాయణములు. రాత్రి 7 గంటలకు శేష వాహన సేవ, 21 న ఉదయం వటపత్రశాయి అలంకార సేవ, రాత్రి హంసవాహన సేవ,22 న శ్రీ కృష్ణాలంకార సేవ, రాత్రి పొన్న వాహనసేవ చేపడతారు.23 న ఉదయం గోవర్ధన గిరి ధారి, సాయంత్రం సింహ వాహన సేవ ఉంటుంది. 24న జగన్మోహినీ అలంకార సేవ, అశ్వ వాహనం పై రాత్రి ఎదుర్కోలు వేడుక చేస్తారు. 25న రాత్రి స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం, 26న రాత్రి 8 గంటలకు దివ్యవిమాన రథోత్సవం,27 న స్వామి వారి చక్రతీర్థ స్నానం.ఫిబ్రవరి 28 న గర్భాలయంలోని మూలవరులకు నిర్వహించే సహస్ర ఘటాభిషేకంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి అవుతాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ గా బబ్బూరు పృథ్వీ గౌడ్

**- రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి**

**- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా : బబ్బూరు పృథ్వీ గౌడ్**



**ఎల్బీనగర్ ఫిబ్రవరి 18 :** కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ గా బబ్బూరు పృథ్వీ గౌడ్ నియమి తులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎం.రాజీవ్ నియా మకపు ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్స్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ గా నియమితులైన బబ్బూరు పృథ్వీ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. రంగారెడ్డి జిల్లాతో పాటు రాష్ట్రవ్యా ప్తంగా ఉన్న వైద్యులను ఏకతాటిపైకి తీసుకొచ్చి వారి సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేస్తానని హామీనిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాభివృద్ధికి ఎంతో శ్రమిస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర సర్కారు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వైద్యులకు తెలియజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. తనను డాక్టర్స్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ గా నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు, పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు, కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎం.రాజీవ్ తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# విజయవంతమైన వెట్టి చాకిరి విమోచన కూటమి వారి ప్రచార కార్యక్రమాలు

**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,ఫిబ్రవరి 18** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వెట్టి విమోచన కూటమి ఫిబ్రవరి 9 నుండి 15 ఫిబ్రవరి 2026 వరకు నిర్వహించిన వారం రోజుల ప్రచార కార్యక్రమాన్ని పార్వతిపురం మన్యం జిల్లాలో విజయవంతంగా పూర్తి చేసింది. ఈ కార్యక్రమంబాండెడ్ లేబర్ సిస్టమ్ అబోలిషన్ యాక్ట్ 1976 చట్టం అమలు లోకి వచ్చి , 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించబడింది.ఫిబ్రవరి 9న నిర్వహించే బాండెడ్ లేబర్ సిస్టమ్ అబాలిషన్ డే సందర్భంగా ప్రారంభమైన ఈ ప్రచారం బానిస కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన, నిరోధక చర్యలు, అమలు వ్యవస్థలను బలోపేతం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.ఈ వారం రోజుల కార్యక్రమంలో భాగంగా క్రింది కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి: జిల్లా స్థాయిలో పోస్టర్ విడుదల కార్యక్రమాలు,ప్రజా ర్యాలీలు అవగాహన ప్రదర్శనలు,బానిస కార్మిక వ్యతిరేక జింగిల్స్‌తో ఆటో ప్రచారం, ప్రమాదానికి లోనైన హాట్‌స్పాట్ల సందర్శనలు,గ్రామ/సమాజ స్థాయి అవగాహన సమావేశాలు,వివిధ శాఖల అధికారుల సెన్సిటైజేషన్ సమావేశాలు,పాఠశాల స్థాయి పోటీలు యువత భాగస్వామ్యం కార్యక్రమాలుఈ ప్రచార కార్యక్రమం ద్వారా సుమారు 1100 మందికి పైగా స్టేక్‌హోల్డర్లు ప్రజలను పార్వతిపురం, సీతానగరం, గరుగుబిల్లి, కొమరాడ, సాలూరు, పాచిపెంట ప్రాంతాల్లో చేరుకోవడం జరిగింది.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, 23 లో వ్యక్తిగత స్వేచ్ఛను హామీ ఇస్తున్నప్పటికీ, బానిస కార్మిక వ్యవస్థ ఇంకా గోప్యంగా కొనసాగుతుండటం ఆందోళనకరం. ఈ సామాజిక దురాచారాన్ని నిర్మూలించడానికి సమిష్టి చర్యలు అవసరమని వెట్టి విమోచన కూటమి పునరుద్ఘాటించింది.




ఈ కార్యక్రమానికి సహకరించిన జిల్లా పరిపాలన, సంబంధిత శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, పాఠశాలలు, సమాజ నాయకులకు కూటమి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ, గౌరవం, న్యాయం కల్పించేందుకు తమ కట్టుబాటును పునరుద్ఘాటించినట్టు నీడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, జిల్లా కన్వీనర్ జిల్లా కౌన్సిల్, పార్వతీపురం మన్యం జిల్లా,వెట్టి విమోచన కమిటీ ఆంధ్ర ప్రదేశ్ పి .వేణుగోపాల రావు తెలిపారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ ఖోఖో పోటీలకు ముగ్గురు ఉప్పరపల్లి పాఠశాల విద్యార్థుల ఎంపిక

**-విద్యార్థులు వర్షిత, లావణ్య అరుణ్ ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న లను అభినందించిన హెచ్ఎం, ఉపాధ్యాయులు...**




**చెన్నారావుపేట: 18 ఫిబ్రవరి** వరంగల్ ఓ సిటీలో జరిగిన జిల్లాస్థాయి సీఎం కప్ ఖోఖో పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 20 నుంచి 23 తేదీల మధ్య నల్గొండలో జరుగు సీఎం కప్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో ముగ్గురు చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు.8వ తరగతి విద్యార్థిని వర్షిత, ఏడవ తరగతి విద్యార్థులు లావణ్య, అరుణ్ ప్రసాద్ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. వీరికి తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న లను హెచ్ఎం జయతోపాటు ఉపాధ్యాయ బృందం అభినందించింది.రాష్ట్రస్థాయి పోటీలలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని కోరారు.

## 4 వ వారం శంబర పోలమాంబ జాతరకు పోటెత్తిన జనం



**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు ఫిబ్రవరి 18 :**కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం శ్రీ శంబర పోలమాంబ అమ్మ వారి జాతర 4 వ వారం భక్తులు అధిక సంఖ్య లో హాజరయ్యారు. శ్రీ పోలమాంబ అమ్మ వారిని అరకు పార్లమెంటరీ టిడిపి అధ్యక్షురాలు మోజూరు తేజోవతి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిటిసి టి. పోలి నాయుడు, మావుడి ప్రసాద్ నాయుడు, అఖ్యాన తిరుపతిరావు ఆమెను ఘనంగా శాలువ తో సత్కరించడం జరిగింది. సాలూరు మాజీ ఎమ్మెల్యే ఆర్ . పి.భంజదేవ్ ఆమె తో పాటు పాల్గొన్నారు. ఆలయాలను పరిరక్షించుకోవడం కూటమి ప్రభుత్వం బాధ్యత అని, ఆలయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## దేవాదుల ప్యాకేజ్ కెనాల్ ను వెంటనే పూర్తి చేయాలి: తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి




**నర్సంపేట: 18 ఫిబ్రవరి** వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం, ఇటికల పల్లి శివారులో గల ఎల్ఎంసి డిసి-3 కెనాల్ ను తెలంగాణ రైతు కూలి సంఘం నాయకులు సందర్శించారు.ఈ కార్యక్ర మంలో తెలంగాణ రైతు కూలీ సం ఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ: ఎల్ఎంసి డిసి-3 కెనాల్ నల్లబెల్లి మండలం గొల్లపల్లె గ్రామం నుండి దామరచెరువు వరకు నిర్మాణం చేయాలని, గత ఆరు సంవత్సరాల క్రితమే ఈ కెనాల్ కు సంబంధించిన ల్యాండ్ ఆక్వేషన్ చేయడం జరిగిందని కానీ సంబంధిత మేఘ కంపెనీ కాంట్రాక్టర్ మధ్యలోనే అసంపూర్తిగా పనులు వదిలేసారని, ఈ కెనాల్ నిర్మాణం పూర్తిచేస్తే దాదాపు 2000ఎకరాలకు నీరు అందుతుందన్నారు.ఈ కెనాల్ నిర్మాణం పూర్తి చేయక పోవడంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు. సంబంధిత ఏఈ కెనాల్ వద్దకు వస్తే మేఘ కంపెనీ కాంట్రాక్టర్ పై ఒత్తిడి తెచ్చి నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే ప్రభుత్వం మరియు అధికారులు వెంటనే స్పందించి మేఘ కంపెనీ కాంట్రాక్టర్ పై ఒత్తిడి తెచ్చి నిర్మాణం చేపట్టేటట్టు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇటుకలపల్లి వార్డ్ మెంబర్ లింగ దారి శంకర్, నూకలమర్రి సదానందం, మహేందర్, భూసాని జితేందర్, గొర్రె శివ కృష్ణ , గొర్రె స్వామి, ఎంబడి స్వామి రైతులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు గుడ్ న్యూస్.. 250 కోట్ల నిధులు రిలీజ్




**హైదరాబాద్ : ఫిబ్రవరి 18,** రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. పంచాయతీలకు రూ.250 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు ఇవాళ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధుల్లో భాగంగా రెండో విడతగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల రూ. 387 కోట్లను విడుదల చేసింది. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాలు, రహదారుల మెరుగుదల వంటి పనులకు ఈ నిధులు వెచ్చించాలని సూచించింది. అయితే 15వ ఆర్థిక సంఘం కింద రాష్ట్రానికి సుమారు రూ. 3000 కోట్లు రావాల్సి ఉంది.

## మదనపల్లి చిన్నారి హత్యాచార నిందితుడి ఆత్మహత్య



**మదనపల్లి :ఫిబ్రవరి 18,** మదనపల్లిలో ఏడేళ్ల బాలికపై హత్యాచార ఘటన తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర కలకలం రేపింది. తాజాగా ఈ కేసులో కీలక పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.కేసులో ప్రధాన నిందితుడైన కులవర్ధన్ ఓ చెరువులో శవమై తేలాడు. అన్నమయ్య జిల్లా కురబల కోట మండలం కనసానివారిపల్లి గ్రామంలో ఉన్న చెరువులో ఓ వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా.. ముదివేడు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మృతదేహాన్ని చెరువులో నుంచి బయటికి తీసి, మృతుడిని కులవర్ధన్ గా గుర్తించారు. అనంతరం డెడ్ బాడీని మదనపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నట్లుగా అనుమానిస్తున్నారు. మరోవైపు కులవర్ధన్ ఇంటివద్ద పోలీసులు బందోబస్త్ ఏర్పాటు చేశారు. కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడా ? లేక ఎవరైనా హత్య చేశారా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నేడే శివాజీ మహారాజ్ జయంతి శోభాయాత్ర





**ఖమ్మం : ఫిబ్రవరి 18,** ప్రతి యేటా అట్టహాసంగా జరగనున్న శివాజీ మహారాజ్ శోభాయాత్రశివాజీ మహా రాజ్ 396 వ జయంతి సందర్భంగా భారీ ఏర్పాట్లుశివాజీ విగ్రహాన్ని వాహనం పై నుండి గల్లి గల్లీ తిప్పుతూ జయంతి వేడు కలు జరపనున్న హిందూ వాహిని కార్య కర్తలుమహిళలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపుఖమ్మం... నేడే ఖమ్మం నగరంలో శివాజీ మహారాజ్ జయంతి శోభాయాత్ర. పెవిలియన్ గ్రౌండ్ నుండి జమ్మి బండ వరకు శోభాయాత్ర అట్ట హాసంగా జరుగుతుందనీ హిందూ వాహిని జిల్లా సంయోజక్ బోయిన సందీప్ కుమార్ తెలిపారు. హిందూ వాహిని ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో వేల సంఖ్యలో హిందూ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేస్తారనీ ఆయన అన్నారు. నగరం మొత్తం కాషాయ ధ్వజాలు ఏర్పాటు చేసి, ప్రతి ఏటా ఎంతో భక్తి శ్రద్ధలతో శివాజీ మహారాజ్ జయంతి శోభాయాత్ర చేస్తామన్నారు. మహిళలు సైతం పెద్ద ఎత్తున శోభాయాత్రలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఏడు వలే ఈ ఏడు మహారాజ్ శోభాయాత్ర ప్రతి ఒక్కరిని సోదర భావంతో భావించి నడిపించాలని కార్యకర్తలను కోరారు.

## ములుగు జిల్లా. ఏటూరునాగారం మండలంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**ములుగు జిల్లా, ఏటూరునాగారం :ఫిబ్రవరి 18,** ములుగు జిల్లా. ఏటూరునాగారం మండలం. మేజర్ గ్రామపంచాయతీ. కాకులమర్రి. శ్రీలత, లక్ష్మణ్ బాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి. ఆధ్వర్యంలో ఆర్టిఐ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లివరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి కు సమాచార హక్కు రక్షణ చట్టం డైరీ అందజేత



**వరంగల్ :ఫిబ్రవరి 18,** :సమాచార హక్కు రక్షణ చట్టం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ మహ్మద్ అమీర్ ఖాన్ ఆధ్వర్యంలోవరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి నీ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 నూతన సంవత్సర 2026 డైరీ నీ అందజేయడం జరిగినది.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..వరంగల్ జిల్లాలో సమాచార హక్కు చట్టం అమలు దిశగా ఒక ముఖ్యమైన అడుగు ముందుకు పడింది., సమాచార హక్కు చట్టం – 2005 ద్వారా ప్రజలకు ప్రభుత్వ సమాచారం తెలుసుకునే హక్కు కల్పించబడిందని తెలిపారు.ప్రభుత్వ పనితీరులో పారదర్శకత ప్రజలు తమ హక్కులను వినియోగించుకోవాలని, ఆర్టీఐ చట్టాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు.కార్యక్రమం అనంతరం అధికారులు ఆర్టీఐ డైరీ అమలు విధానం గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కార్యదర్శ యహీయా జాబురి హనుమకొండ ఉపాధ్యక్షులు మొహమ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# మాజీ ఎమ్మెల్యే కృషితోనే బంజారా భవనానికి నిధులు మంజూరు

**- బిఆర్ఎస్ యువ నాయకులు సందీప్ నాయక్**



పరిగి ఫిబ్రవరి 19 : గత బీఆర్ఎస్ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్, చొరవతో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కృషితో పరిగిలో బంజారా భవన నిర్మాణానికి రూ. 2 కోట్ల నిధులు మంజూరయ్యాయి. గిరిజనుల ఆత్మగౌరవ ప్రతీకగా నిర్మిస్తున్న ఈ భవనానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ గత రెండు సంవత్సరాల క్రితమే పూర్తయిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం దీనికి నిధులు మంజూరు చేసిందని బిఆర్ఎస్ యువ నాయకులు సందీప్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ.... పరిగి మాజీ శాసన సభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి చొరవతో బంజారా భవన నిర్మా ణానికి నిధులు మంజూరు అయ్యాయి గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో, వారి అవసరాల కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఈ కమ్యూనిటీ భవన నిర్మాణాలకు ప్రత్యేక నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. దీనిలో భాగంగానే పరిగి ప్రాంతంలో గిరిజనుల జనాభా ఎక్కువ ఉంటుంది. కాబట్టి బంజారా భవన నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలు మం జూరు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ను మహేష్ రెడ్డి, కోరగా వెంటనే రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మొదట బంజారా భవన నిర్మాణానికి పరిగి మండలం రంగాపూర్ సమీపంలోని హైదరాబాద్ ప్రధాన రహదారి పక్కన ప్రభుత్వ స్థలంలో భూమి కేటాయిస్తే ప్రభుత్వం మారిన తర్వాత ఇక్కడి ప్రస్తుత ఎమ్మెల్యే మున్సిపల్ పరిధిలోని తుంకలగడ్డ, ( విద్యారణ్యాపూర్ ) కు మార్చి ఇక్కడ నిర్మాణం చేపడుతున్నారు. నిధులు మంజూరు అయ్యి రెండు సంవత్సరాలు అవుతుంది. ఇప్పటికే పూర్తిలవలసిన నిర్మాణ పనులపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా అంతే కాదు మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, తెచ్చిన నిధులతోనే పరిగి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి తప్ప కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది ఏం లేదన్నారు. నిధులు మంజూరు చేసింది మాత్రం బిఆర్ఎస్ ప్రభుత్వం అయితే గొప్పలు చెప్పుకోవడం మాత్రం కాంగ్రెస్ నాయకులని సందీప్ నాయక్, తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు, స్పందించి వెంటనే బంజారా భవనాన్ని పూర్తి చేయాలని సందీప్ నాయక్ డిమాండ్ చేశారు.

# చీకట్లో ఉన్న కాలనీలో వెలుగులు తెచ్చిన - కౌన్సిలర్ బి రవికుమార్



పరిగి ఫిబ్రవరి 19 : పరిగి పట్టణ మున్సిపల్, లో పాలకుల పదవీకాలం ముగిసిన తర్వాత అన్ని వార్డులతో పాటు పదో వార్డు లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిలో భాగంగానే కె వి ఎస్ కాలనీలో గత కొన్ని రోజులుగా విద్యుత్ దీపాలు లేక రాత్రి సమయంలో చీకట్లో కాలనీ ప్రజలు, ఇబ్బందులు ఎదుర్కొనేవారు. కాలనీ ప్రజల ద్వారా ఇట్టి విషయం తెలుసుకున్న పదో వార్డు కౌన్సిలర్ బి రవికుమార్, బుధ వారం కాలనీలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించడంతో కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రవికుమార్ మాట్లాడుతూ.. ప్రజలు నాపై నమ్మకం ఉంచి నాకు మరో అవకాశం ఇచ్చారు. ఇట్టి అవకాశాన్ని పదో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కాలనీలో ఎలాంటి సమస్య ఉన్న వెంటనే పరిష్కరించే విధంగా పనిచేస్తానని ఆయన అన్నారు.

# ఖుదావంద్ పూర్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- కృషితోనే తెలంగాణ రాష్ట్ర సాధన**

**- ఖుదావంద్ పూర్ సర్పంచ్ మోడే యాదయ్య**





పరిగి ఫిబ్రవరి 19 : తెలంగాణ జాతిపిత బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకల్లో భాగంగా మంగళవారం వికారాబాద్ జిల్లా పరిగి మండలం ఖుదావంద్ పూర్, గ్రామ సర్పంచ్ మోడే యాదయ్య, ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన చౌరస్తాలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించిన అనంతరం కెసిఆర్ సార్ జన్మదిన శుభాకాంక్షలు అంటూ నినాదాలు చేస్తూ ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోడే యాదయ్య, మాట్లాడుతూ.. కెసిఆర్ కృషితోనే తెలంగాణ రాష్ట్ర సాధన జరిగిందని, ఆయన 10 ఏళ్ల ముఖ్య మంత్రి పరిపాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని అన్నారు. పేదల సంక్షేమం, రైతు బీమా , రైతుబంధు, పథకాలు, మౌలిక సదు పాయాల అభివృద్ధి, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి అనేక కార్యక్రమాలు రాష్ట్రాన్ని దేశంలో ప్రత్యేక స్థానంలో నిలి పా యని కొనియాడారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన గొప్ప నాయకుడు అని అన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అన్నారు. కాంగ్రెస్ మోసాలు ఎవరు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పంచ నర్సింలు, గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అప్పా మన్నెగూడ రోడ్డు నిర్మాణం

**- ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం అని చెప్పుకోవడం హాస్యాస్పదం**

**- నరేంద్ర మోడీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం**

**- వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు,**



పరిగి ఫిబ్రవరి 19 : నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అబద్ధాలు మాట్లాడుతూ...తప్పుడు ప్రచారం చేసుకుంటూ సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అన్నట్టు వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తీరు పై మండిపడ్డ బిజెపి నాయకులు, వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు, బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కరణం ప్రహ్లాద్ రావు, మాట్లాడుతూ...గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే కేంద్ర ప్రభుత్వం అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ మీదగా ఫోర్ లైన్ల రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగింది. కానీ పర్యావరణం దృష్ట్యా వేసిన కేసు వలన రోడ్డు నిర్మాణ పనులు ఆగిపోయాయి మొన్న జరిగిన ఆర్టీసీ బస్సు రోడ్డు ప్రమాదం కారణంగా అట్టి కేసును కొట్టి వేసి రోడ్డు నిర్మాణానికి కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో తిరిగి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. కానీ ఇక్కడి స్థానిక పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, మాత్రం మా ప్రభుత్వమే నిధులు కేటాయించి నిర్మాణం చేపడుతుంది. అని డప్పు కొట ్టకోవడం సరైన పద్ధతి కాదని ప్రహ్లాద్ రావు, అన్నారు. పరిగి ఎమ్మెల్యేగా ఎన్నుకోబడినప్పటి నుండి పరిగి నియోజకవర్గంలో ఏ కార్యక్రమా నికి హాజరైన అబద్ధాలు మాట్లాడడం తప్ప ఎక్కడ కూడా నిజాలు మాట్లాడడం లేదని ఆ యన మండిపడ్డారు. హైదరాబాద్, నుండి పరిగి, కి వస్తూ పోతూ బీజాపూర్ హైవే రోడ్డు నిర్మాణ పనుల దగ్గరికి వెళ్లి జెసిబి ఎక్కి వీడియె ాలు తీయించుకొని సోషల్ మీడియాలో సోకు లు పడడం తప్ప రోడ్డు నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే, కు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మానుకొని బీజాపూర్ హైవే రోడ్డు నిర్మాణం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని ఎమ్మెల్యే ఒప్పుకోవాలన్నారు. గత 12 సంవత్సరాలుగా పట్టణాలు, గ్రామాలు, అభివృద్ధి చెందు తున్నాయి అంటే కేంద్ర ప్రభుత్వ నిధులతోనేనని ప్రజలు తెలుసుకోవాలన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పరిగిలో రామ్మోహన్ రెడ్డి అబద్ధాలు చెప్పుకోవడం అవినీతి అక్రమాలకు పాల్ప డడం తప్ప వాళ్ళు చేసింది ఏమీ లేన్నారు. వాళ్లు చేసింది ఏదైనా ఉందా అంటే ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టడం ఆరు గ్యారంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి తప్పుదోవ పట్టించడమేనని ప్రహ్లాద్ రావు, అన్నారు.

**- పార్టీలకు అతీతంగా కేంద్ర నిధులతో గ్రామాల అభివృద్ధి**

పార్టీలకు అతీతంగా నిధులు కేటాయిస్తూ గ్రామాలు పట్టణాల అభివృద్ధికి కృషీ చేస్తున్నది ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. బీసీలకు అన్యాయం చేస్తూనే అన్ని విధాల న్యాయం చేస్తున్నాం అంటూ ముఖ్యమంత్రి ఎమ్మె ల్యేలు అబద్ధపు ప్రచారాలు చేసుకు ంటు న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్టంలో పరిగి, లో డ్రగ్స్ మాఫియా అక్రమాలు అవినీతి పెరిగిపో యాయా న్నారు. రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ఎమై నా చేశారా అంటే ఏమీ లేదు గుండు సున్నా తప్ప.. ఇక మీరు ఏమి చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. కేంద్రం నిధులతో అభివృద్ధి జరుగుతుంటే రాష్ట్ర నిధులని చెప్పుకోవడం ఒక్క కాంగ్రెస్ నాయకులకే చెల్లుతుందని ప్రహ్లాద్ రావు, అన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు




**- మహిళలపై జరుగుతున్న నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన**

**- సైబర్ మోసాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి**

**- అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జ్ నర్సింలు**

పరిగి ఫిబ్రవరి 19 : సైబర్ నేరగాళ్ల పట్ల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన షీ టీం కళ బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాలపై షీ టీం కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి షీటీం ఇన్చార్జి నర్సింలు, మాట ్లాడుతూ... విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని అందిస ్తున్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధపడు తున్నామని విద్యార్థినులు, యువతులు, మహిళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగుతాయి. నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకుంటారన్నారు. ప్రాంతం, టైమ్? ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసుకుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.

**- బాల్య వివాహాల ప్రభావం**

చిన్న వయస్సులోనే వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలికలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు సామాజికంగా విడిగా ఉండడం వంటి పరిస్థితులకు గురౌతారు. బాల్య వివాహాలతో చదువు ఆగిపోవడం, వలన పేదరి కాన్ని అనుభవించవలసి వస్తుంది. లేత వయస్సులో వివాహాలు జరగడం వల్ల కాన్పు కష్టం కావటం వల్ల ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

**- మత్తు పదార్థాలు**

మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేస్తుంది. జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణికవేశంలో చేసిన పొరపాట్లకు జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవాట ుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. గంజాయి, డ్రగ్స్, గుట్కా లాంటివి వినియోగిస్తే చర్యలు తప్పవు, గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్రయాలను చేస్తే పోలీసులకు సమాచారం అందించ ాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వాతి, ఉపాధ్యాయ బృందం, షీ టీం కళాబృందం, తదితరులు పాల్గొన్నారు.

# ఆలుగడ్డలను ఇలా తింటున్నారా అయితే డయాబెటిస్ వస్తుంది జాగ్రత్త..



చాలా మంది ఆహారంగా తీసుకునే కూరగాయల్లో ఆలుగడ్డలు కూడా ఒకటి. ఇవి చాలా తక్కువ ధరలో విరివిగా లభిస్తూ ఉంటాయి. వీటితో అనేక రకాల వంటకాలను తయారు చేస్తూ ఉంటారు. ఆలుగడ్డలతో చేసే వంటకాలు చాలా రుచిగా ఉంటాయి. పిల్లలు కూడా వీటిని ఇష్టంగా తింటారు. ఆలుగడ్డల్లో మనిషి శరీరానికి అవసరమయ్యే పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. చర్మ సౌందర్యాన్ని మెరుగుపరచడంలో కూడా ఆలుగడ్డలు సహాయపడతాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ వీటిలో పిండి పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీర బరువు పెరగడంతో పాటు టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం కూడా ఎక్కువగా ఉంటుంది. కనుక చాలా మంది ఆలుగడ్డలను తీసుకోవడం తగ్గిస్తుంటారు. టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం..

అయితే ఆలుగడ్డలను సరైన విధానంలో తీసుకోకపోవడం వల్ల ఇవి అనారోగ్యానికి దారి తీస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఆలుగడ్డలను ఫ్రెంచ్ ఫ్రైస్ రూపంలో తీసుకోవడం వల్ల ఇవి టైప్ 2 డయాబెటిస్ కు దారి తీస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం టైప్ 2 డయాబెటిస్ సర్వసాధారణమైపోయింది. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడంతో పాటు ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది. ఇది క్రమంగా గుండె జబ్బులకు దారి తీస్తుంది. శరీర అవయవాల పనితీరు తగ్గుతుంది. డీప్ ఫ్రై రూపంలో ఆలుగడ్డలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతున్నాయని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. ఆలుగడ్డలను ఉడికించి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుందని, ఉడికించిన ఆలుగడ్డల కారణంగా డయాబెటిస్ వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు.

వీటిని తీసుకోవాలి..అయితే డయాబెటిస్ సమస్య రాకుండా ఉండాలంటే అధిక ఫైబర్, ప్రోటీన్ ఉండే ఆహారాలను తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. తృణ ధాన్యాలు, పండ్లు, కూరగాయలను ఆహారంగా తీసుకోవాలి.

# టాప్ 10లోకి దూసుకొచ్చిన ఇషాన్ కిషన్



## ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ విడుదల

టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ ఇషాన్ కిషన్ టీ20 ర్యాంకింగ్స్‌లో టాప్ 10లోకి దూసుకొచ్చాడు. టీ20 వరల్డ్‌కప్‌లో సంచలన ప్రదర్శనతో అదరగొడుతున్న ఇషాన్, తాజాగా ఐసీసీ విడుదల చేసిన ర్యాకింగ్స్‌లో ఏకంగా 17 స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. దీంతో ప్రస్తుతం 732 రేటింగ్స్‌తో ఇషాన్ ఎనిమిదో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక అభిషేక్ శర్మ తన అగ్రస్థానాన్ని పదిలంగా ఉంచుకున్నాడు. ఇక యువ ఆటగాడు తిలక్ వర్మ ఒక స్థానం మెరుగుపర్చుకొని నాలుగో ప్లేస్‌కు ఎగబాకాడు. టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్లేస్‌లో ఎలాంటి మార్పు లేదు. అతడు 747 రేటింగ్స్‌తో ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు. దీంతో టీ20 ర్యాకింగ్స్‌లో టాప్ 10లో నలుగురు భారత బ్యాటర్లు ఉన్నారు. మరోవైపు ఇటీవల ఆస్ట్రేలియాపై సెంచరీ బాదిన శ్రీలంక స్టార్ బ్యాటర్ పాథుమ్ నిస్సంక మూడు స్థానాలు ఎగబాకి మూడో ర్యాంక్‌కు చేరుకున్నాడు. మరోవైపు భారత యువ సెన్సేషన్ అభిషేక్ శర్మ తన నంబర్ 1 స్థానాన్ని పదిలం చేసుకున్నారు. గత కొన్ని ఇన్నింగ్స్‌ల్లో ఆశించిన స్థాయిలో రాణించకపోయినా.. తన వద్ద ఉన్న 891 రేటింగ్ పాయింట్లతో ప్రపంచ అత్యుత్తమ టీ20 బ్యాటర్‌గా అభిషేక్ శర్మ కొనసాగుతున్నాడు. ఇక టీ20 స్పెషలిస్ట్, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన నిలకడైన ప్రదర్శనతో 6వ స్థానంలో స్థిరంగా ఉండగా.. యువ ఆటగాడు తిలక్ వర్మ ఒక స్థానాన్ని మెరుగుపరుచుకుని 4వ ర్యాంకుకు చేరుకున్నాడు. టాప్-10లో నలుగురు భారత బ్యాటర్లు ఉండటం టీమిండియా బ్యాటింగ్ బలానికి నిదర్శనం. తాజా ర్యాంకింగ్స్‌లో ఇతర దేశాల ఆటగాళ్లలో కూడా భారీ మార్పులు కనిపించాయి. ఇంగ్లండ్‌కు చెందిన ఫిల్ సాల్ట్ రెండో స్థానంలో కొనసాగుతుండగా.. టీ20 ప్రపంచకప్‌లో సెంచరీతో అదరగొట్టిన శ్రీలంక బ్యాటర్ పాతుమ్ నిస్సంకా మూడు స్థానాలు మెరుగుపరుచుకుని మూడో ర్యాంకును కైవసం చేసుకున్నాడు. పాకిస్థాన్ ఆటగాడు సాహిబ్‌జాదా ఫర్హాన్ 5వ స్థానంలో, ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ 7వ స్థానంలో నిలిచాడు. ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ ట్రావిస్ హెడ్ మాత్రం 10వ స్థానానికి పడిపోయాడు. ఈ ర్యాంకింగ్స్ విశ్లేషిస్తే.. భారత క్రికెట్‌లో యువ ఆటగాళ్ల హవా స్పష్టంగా కనిపిస్తోంది. సీనియర్ల గైర్హాజరీలో కూడా అభిషేక్, తిలక్, ఇషాన్ వంటి యువకులు ప్రపంచ స్థాయి ర్యాంకుల్లో అగ్రస్థానంలో ఉండటం గమనార్హం. ముఖ్యంగా ఇషాన్ కిషన్ కనబరుస్తున్న దూకుడు రాబోయే మ్యాచ్‌ల్లో ఆయనను మరిన్ని మెరుగైన స్థానాలకు తీసుకెళ్లే అవకాశం ఉంది. ప్రపంచకప్ కీలక దశకు చేరుకుంటున్న తరుణంలో భారత బ్యాటర్లు ఇలాంటి ఫామ్‌లో ఉండటం జట్టుకు పెద్ద సానుకూలాంశం. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్-10 బ్యాటర్లు 1. అభిషేక్ శర్మ2. ఫిల్ సాల్ట్3. పాతుమ్ నిస్సంకా4. తిలక్ వర్మ5. సాహిబ్జాదా ఫర్హాన్6. సూర్యకుమార్ యాదవ్7.జోస్ బట్లర్8.ఇషాన్ కిషన్9. టిమ్ సీఫర్ట్ 10. ట్రావిస్ హెడ్



# అభిషేక్ వైపే మొగ్గు చూపుతున్న కోచ్..

టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా విజయవంతంగా సూపర్ 8 రౌండ్‌లోకి అడుగుపెట్టింది. జట్టు మొత్తం ఫుల్ జోష్‌లో ఉన్నప్పటికీ, ఓపెనర్ అభిషేక్ శర్మ ఫామ్ మాత్రం ఇప్పుడు అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. వరుసగా డకౌట్ అవుతూ నిరాశపరుస్తున్న ఈ యువ ఆటగాడి భవిష్యత్తు సూపర్ 8లో ఎలా ఉండబోతుందనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అయితే టీమ్ మేనేజ్మెంట్ మాత్రం అతనికి పూర్తి మద్దతుగా నిలుస్తుండటం విశేషం.అభిషేక్ శర్మ గణాంకాలు చూస్తుంటే పరిస్థితి కాస్త సీరియస్‌గానే కనిపిస్తోంది. గత ఆరు ఇన్నింగ్స్‌ల్లో అతను ఏకంగా నాలుగు సార్లు సున్నా (డకౌట్) పరుగులకే వెనుదిరిగాడు. ఇందులో రెండు సార్లు ఈ వరల్డ్ కప్ టోర్నీలోనే జరగడం గమనార్హం. మధ్యలో కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌కు కూడా అతను దూరమయ్యాడు. మొదటి బంతి నుంచే భారీ సిక్సర్లు, ఫోర్లు బాదడం అభిషేక్ శైలి. ఈ దూకుడు వల్లే అతను టీ20 ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్‌కు చేరుకున్నాడు. కానీ అదే దూకుడు ఇప్పుడు అతనికి శాపంగా మారి వికెట్లు పారేసుకునేలా చేస్తోంది. ఈ వరుస వైఫల్యాలపై టీమిండియా బ్యాటింగ్ కోచ్ సిదాన్షు కోటక్ స్పందించారు. టీ20 లాంటి వేగవంతమైన ఫార్మాట్‌లో బ్యాటర్లు తక్కువ పరుగులకే అవుట్ అవ్వడం చాలా సాధారణ విషయమని ఆయన అన్నారు. దీని గురించి అతిగా విశ్లేషించి బుర్ర పాడు చేసుకోవాల్సిన అవసరం లేదని, అలా చేస్తే ప్రత్యర్థి కంటే మనమే ఎక్కువ అయోమయానికి గురవుతామని అభిప్రాయపడ్డారు. అభిషేక్ శర్మకు గేమ్ ప్లాన్ మీద పూర్తి స్పష్టత ఉందనీ, అనారోగ్యం పాలవ్వకముందు అతను అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడని కోటక్ గుర్తుచేశారు. టీ20 క్రికెట్‌లో 10 బంతుల్లో 30 పరుగులు చేయడం కూడా చాలా కీలకమని, అభిషేక్ అటాకింగ్ మోడ్‌లో ఉండటమే జట్టుకు ప్లస్ పాయింట్ అని కోచ్ పేర్కొన్నారు. ఒకటి రెండు మ్యాచ్‌ల్లో విఫలమైనంత మాత్రాన ఆడే పద్ధతిని మార్చుకోవాల్సిన అవసరం లేదని, పిచ్ స్వభావం మరియు పరిస్థితులను బట్టి ప్రణాళికలు మారుస్తామని తెలిపారు. మొత్తానికి సూపర్ 8లో కూడా అభిషేక్ శర్మ తనదైన శైలిలో విరుచుకుపడతాడని మేనేజ్మెంట్ గట్టి నమ్మకంతో ఉంది.



# జమ్మూ కశ్మీర్ రంజీ టీమ్ చరిత్ర

- తొలిసారి ఫైనల్ చేరిన జట్టు
- 67 ఏళ్లలో ఇదే తొలిసారి..!

జమ్మూ కశ్మీర్ రంజీ టీమ్ చరిత్ర సృష్టించింది. 67 ఏళ్ల రంజీ ట్రోఫీ క్రికెట్ చరిత్రలో తొలిసారి ఫైనల్ చేరింది. రంజీ ట్రోఫీ 2025-26 సీజన్‌లో భాగంగా బెంగాల్‌తో జరిగిన సెమీఫైనల్లో సమష్టిగా రాణించిన జమ్మూ కశ్మీర్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగాల్ తొలి ఇన్నింగ్స్‌లో 328 పరుగులు చేసింది. సుదీప్ కుమార్ ఘరామి(146) సెంచరీతో ఆకట్టుకున్నాడు. అనంతరం జమ్మూ కశ్మీర్ తొలి ఇన్నింగ్స్‌లో 302 పరుగులకు ఆలౌటైంది. భారత పేసర్ మహమ్మద్ షమీ(8/90) కెరీర్ బెస్ట్ ప్రదర్శన కనబర్చాడు. అబ్దుల్ సమద్(82), పరాస్ డోగ్రా(58) హాఫ్ సెంచరీలతో రాణించారు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో బెంగాల్ 99 పరుగులకే కుప్పకూలింది. షాబాజ్ అహ్మద్(24) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. జమ్మూ కశ్మీర్ బౌలర్లు ఔకిబ్ నబీ(4/36), సునీల్ కుమార్(4/27) నాలుగేసి వికెట్లతో బెంగాల్ పతనాన్ని శాసించారు. యుద్వీర్ సింగ్ చరక్ 2 వికెట్లు పడగొట్టాడు. నాలుగో రోజు ఆటలో జమ్మూ కశ్మీర్ 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు చేసి విజయాన్నందుకుంది. అబ్దుల్ సమద్(30 నాటౌట్), శుభమ్ పుండిర్(27) రాణించారు. బెంగాల్ బౌలర్లలో ఆకాశ్ దీప్ మూడు వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ ఒక వికెట్ పడగొట్టాడు. మరో సెమీఫైనల్లో కర్ణాటక, ఉత్తరఖాండ్ తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో కర్ణాటక 770 పరుగుల ఆధిక్యంలో ఉంది.

# పాక్ హాకీ టీమ్ దయనీయ పరిస్థితి

- కన్నీటి పర్యంతమైన కెప్టెన్ షకీల్ బట్



ఓవైపు పాకిస్థాన్ క్రికెట్ టీమ్ పేలవ ప్రదర్శనతో సతమతమవుతుంటే మరోవైపు ఆ దేశ హాకీ టీమ్ దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటుంది. ఆస్ట్రేలియా పర్యటనను ముగించుకొని స్వదేశానికి చేరిన పాకిస్థాన్ హాకీ టీమ్ కెప్టెన్ షకీల్ బట్ కన్నీటి పర్యంతమయ్యాడు. లాహోర్ విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడిన షకీల్ బట్.. ఆస్ట్రేలియా పర్యటనలో తీవ్ర అవమానాలు ఎదుర్కొన్నామని ఆవేదన వ్యక్తం చేశాడు. పాకిస్థాన్ హాకీ ఫెడరేషన్ పాలనా వైఫల్యాలపై అసహనం వ్యక్తం చేశాడు.ఆస్ట్రేలియాలో వంటగదిని శుభ్రం చేయడంతో పాటు పాత్రలు కడగాల్సి వచ్చిందని చెప్పాడు. ఇలాంటి దయనీయమైన పరిస్థితుల్లో విజయాలు ఎలా సాధిస్తామని ప్రశ్నించాడు. ప్రస్తుత హాకీ పాలక వర్గంతో ముందుకు సాగలేమని స్పష్టం చేశాడు. ఆస్ట్రేలియా పర్యనటకు వెళ్లిన పాకిస్థాన్ హాకీ టీమ్‌కు సరైన వసతులు లభించలేదు. సిడ్నీ విమానాశ్రయంలో దిగిన పాక్ ఆటగాళ్లకు 13 గంటల పాటు ఆకలి, దప్పికలతో అలమటించారు. హోటల్‌కు వెళ్లగా.. ముందస్తు చెల్లింపులు జరగలేదని గదులు ఇచ్చేందుకు నిరాకరించారు. దాంతో పాక్ ఆటగాళ్లు ఆస్ట్రేలియా వీధుల్లో నిరాశ్రయులై తిరిగారు. అనంతరం వారికి బస లభించింది. ఈ ఘటన జరిగిన మరుసటి రోజే జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 3-2తో పాకిస్థాన్ చిత్తయ్యింది. ఆ తర్వాత జర్మనీతో జరిగిన మ్యాచ్‌లోనూ ఓటమిపాలైంది. పాకిస్థాన్ స్పోర్ట్స్ బోర్డు ఈ పర్యటన కోసం హాకీ ఫెడరేషన్‌కు సుమారు కోటి రూపాయలు వరకు కేటాయించింది. కానీ, నిధుల ఖర్చుపై అడ్మినిస్ట్రేషన్ స్పష్టత ఇవ్వలేదని షకీల్ బట్ తెలిపాడు. 13 రోజులు బస చేయాల్సిన చోట కేవలం 10 రోజులకే హోటల్ బుకింగ్ చేశారని, చివరి మూడు రోజులు చౌకైన హోటళ్లకు తరలించారని ఆరోపించాడు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన పాకిస్థాన్ ప్రధాని హెహబాజ్ షరీఫ్ సమగ్ర విచారణకు ఆదేశించారు. మీడియాతో మాట్లాడితే క్రమశిక్షణా చర్యల బెదిరింపులు ఉంటాయని తెలిసినా.. ఆస్ట్రేలియాలో పడ్డ అవమానాన్ని షకీల్ బట్ ద,ై ్యంగా

# భారీ స్కోర్ లక్ష్యంగా బరిలోకి టీమిండియా

టీ20 వరల్డ్ కప్ 2026లో విజయం సాధించేందుకు టీమిండియా ముందుగానే పక్కా ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో భారత్ అద్భుత విజయాలు నమోదు చేసింది. తొలి మ్యాచ్‌లో ఖూూను, రెండో మ్యాచ్‌లో నమీబియాను ఓడించిన భారత జట్టు, మూడో మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై ఘన విజయం సాధించింది. కొద్ది రోజుల్లోనే సూపర్-8 దశ ప్రారంభం కానుంది. సూపర్-8లో జట్లు రెండు గ్రూపులుగా విడగొట్టబడతాయి. గ్రూప్ స్టేజ్‌లో భారత్ చివరి మ్యాచ్ నెదర్లాండ్స్‌తో ఆడనుంది. ఈ మ్యాచ్‌కు ముందే హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సూపర్-8 కోసం టీమిండియా పర్ఫెక్ట్ ప్లేయింగ్ ఎలెవన్‌ను సిద్ధం చేశారని సమాచారం. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం నీలి జెండాలతో నిండిపోనుంది. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతుంది. భారత్ ఈ మ్యాచ్‌ను తప్పకుండా గెలిచి, బోర్డుపై భారీ స్కోర్ నమోదు చేయాలనే లక్ష్యంతో బరిలోకి దిగనుంది. హోం గ్రౌండ్‌లో నెదర్లాండ్స్‌ను ఓడించి సెమీఫైనల్ దిశగా బలమైన అడుగు వేయాలని టీమిండియా భావిస్తోంది. వర్షం అంతరాయం లేకుండా మ్యాచ్ జరిగితే, క్రికెట్ అభిమానులకు హై-వోల్టేజ్ డ్రామా చూడడానికి సిద్ధంగా ఉంది. ఈ మ్యాచ్ అనంతరం ఫిబ్రవరి 21 నుంచి సూపర్-8 పోరాటాలు మొదలవుతాయి. 21న జరిగే సూపర్-8 మ్యాచ్‌కు ఇంకా అర్హత సాధించిన జట్టు ఖరారు కాలేదు. అయితే ఫిబ్రవరి 22న ఇంగ్లాండ్ వర్సెస్ శ్రీలంక, భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మ్యాచ్‌లు ఫిక్స్ అయ్యాయి. ఈ కీలక దశకు ముందు, టీమిండియా తమ లోపాలపై పని చేసి సూపర్-8కు మరింత బలంగా సిద్ధమవుతోంది. ముఖ్యంగా దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్‌లో మెరుగైన ప్రదర్శన లక్ష్యంగా ప్రాక్టీస్ చేస్తోంది. సూపర్-8లో భారత్ తొలి మ్యాచ్ దక్షిణాఫ్రికాతో ఉంటుంది. ఓపెనింగ్ జోడీగా ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మలు బరిలోకి దిగే అవకాశం ఉంది. మూడో స్థానంలో తిలక్ వర్మ బ్యాటింగ్ చేయనున్నాడు. తొలి మ్యాచ్‌లో దూకుడుగా ఆడినప్పటికీ 25 పరుగులకే ఔట్ అయ్యాడు. రెండో, మూడో మ్యాచ్‌ల్లో కూడా అతడు 25 పరుగులే చేయగలిగాడు. నాలుగో స్థానంలో ఎప్పటిలాగే టీమిండియా నాయకుడు సూర్యకుమార్ యాదవ్ కనిపించనున్నాడు. తొలి మ్యాచ్‌లో అతని కెప్టెన్సీ ఇన్నింగ్స్ జట్టుకు విజయం అందించింది. అతని 84 పరుగుల ఇన్నింగ్స్‌ను అభిమానులు చాలా కాలం గుర్తుంచుకుంటారు. ఐదో స్థానంలో శివమ్ దూబే ఆడనున్నాడు. ఆరవ స్థానంలో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఉండగా, ఏడో స్థానంలో అక్షర్ పటేల్ కనిపిస్తాడు. బౌలింగ్ విభాగంలో అర్షదీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా వేగబౌలింగ్




# టీ20 వరల్డ్ కప్ నుంచి మతీషా పతిరానా అవుట్



శ్రీలంక క్రికెట్ జట్టుకు, ఐపీఎల్ ఫ్రాంచైజీ కోల్‌కతా నైట్ రైడర్స్‌కి భారీ షాక్ తగిలింది. శ్రీలంక స్టార్ పేసర్, బేబీ మలింగగా పిలవబడే మతీషా పతిరానా గాయం కారణంగా టీ20 వరల్డ్ కప్ 2026 నుంచి దాదాపుగా నిష్క్రమించాడు. కేవలం శ్రీలంకకే కాకుండా, అతన్ని భారీ ధరకు కొనుగోలు చేసిన కేకేఆర్‌కు కూడా ఇది పెద్ద తలనొప్పిగా మారింది. టీ20 వరల్డ్ కప్ గ్రూప్ స్టేజ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో పతిరానా గాయపడ్డాడు. తన మొదటి ఓవర్ (ఇన్నింగ్స్ 3వ ఓవర్) వేస్తున్న సమయంలో, నాలుగో బంతి వేసిన వెంటనే ఎడమ కాలి హామ్‌స్ట్రింగ్ నొప్పితో మైదానంలోనే కుప్పకూలాడు. నొప్పితో విలవిలలాడిన పతిరానాను ఫిజియోలు మైదానం వెలుపలికి తీసుకెళ్లారు. ఆ ఓవర్‌లోని మిగిలిన రెండు బంతులను కెప్టెన్ దసున్ శనక పూర్తి చేయాల్సి వచ్చింది.తాజా సమాచారం ప్రకారం.. పతిరానా కనీసం 3 నుంచి 4 వారాల పాటు ఆటకు దూరమయ్యే అవకాశం ఉంది. దీనివల్ల శ్రీలంక సూపర్-8 రౌండ్‌కు అర్హత సాధించినప్పటికీ, పతిరానా అందుబాటులో ఉండకపోవచ్చు. అతని స్థానంలో దిల్షాన్ మధుశంక లేదా బినుర ఫెర్నాండో జట్టులోకి వచ్చే అవకాశం ఉంది.

# ఆకాశమే హద్దుగా చెలరేగిన సాహిబ్‌జాదా ఫర్హాన్

టీ20 వరల్డ్ కప్ 2026 రసవత్తరంగా సాగుతోంది. నమీబియాతో జరిగిన కీలక పోరులో పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. పసికూన బౌలింగ్‌ను చీల్చి చెండాడుతూ కెరీర్‌లో మొట్టమొదటి అంతర్జాతీయ టీ20 సెంచరీని నమోదు చేశాడు. కేవలం 57 బంతుల్లోనే 11 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో వంద మార్కును అందుకున్న ఫర్హాన్, ఈ క్రమంలో టీమిండియా స్టార్ బ్యాటర్ ఈషాన్ కిషన్‌ను వెనక్కి నెట్టి సరికొత్త రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. మ్యాచ్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన ఫర్హాన్.. చివరి వరకు నాటౌట్‌గా నిలిచి 58 బంతుల్లో 100 పరుగులు పూర్తి చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 172.4గా నమోదైంది. గతంలో అతని అత్యుత్తమ స్కోరు 80 పరుగులు కాగా, ఇప్పుడా రికార్డును అధిగమించాడు.



# మళ్లీ తెరపైకి శివాజీ-లయ జోడీ..



## మార్చి 6న 'సాంప్రదాయిని సుప్పినీ సుద్దపూసని'

ఒకప్పుడు తమ నటనతో తెలుగు ప్రేక్షకులను ఎంతగానో అలరించిన నటుడు శివాజీ, లయల జోడీ చాలా కాలం తర్వాత మళ్లీ వెండితెరపై సందడి చేయబోతోంది. వీరిద్దరూ ప్రధాన పాత్రలలో నటిస్తున్న కొత్త చిత్రం 'సాంప్రదాయిని సుప్పినీ సుద్దపూసని'. ఈ సినిమా మార్చి 6న థియేటర్లలో విడుదల కానున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.కుటుంబం, పరిస్థితులు, నేరం, ఇన్వెస్టిగేషన్ అనే అంశాలతో సినిమా గ్రిప్పింగ్‌గా సాగుతుందని మేకర్స్ తెలిపారు. ఆద్యంతం వినోదంతో పాటు ఉత్కంఠను కూడా పంచేలా ఈ చిత్రం ఉండబోతోందని స్పష్టమవుతోంది.ఈ సినిమాకు మరో ప్రత్యేకత ఏమిటంటే, నటుడు శివాజీనే స్వయంగా నిర్మాతగా వ్యవహరించడం. శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆయనే ఈ చిత్రాన్ని నిర్మించారు. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అలీ, ధన్‌రాజ్, ప్రిన్స్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. రంజిన్ రాజ్ సంగీతం అందిస్తున్నారు. చాలా ఏళ్ల తర్వాత శివాజీ-లయల కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.

# ది కేరళ స్టోరీ సీక్వెల్..ట్రైలర్ విడుదల

## సంచలనం సృష్టిస్తున్న ట్రైలర్




2023లో బాక్సాఫీస్ వద్ద వివాదాలు సృష్టించిన 'ది కేరళ స్టోరీ' చిత్రానికి సీక్వెల్‌గా 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్' ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 27న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో, తాజాగా చిత్ర యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేయగా.. ఈ ట్రైలర్ సామాజిక మాధ్యమాల్లో పెను దుమారం రేపుతోంది. మొదటి భాగం కంటే ఈ సీక్వెల్ మరింత వివాదాస్పదంగా, అత్యంత తీవ్రమైన అంశాలతో రూపొందినట్లు ట్రైలర్ చూస్తుంటే స్పష్టమవుతోంది. రాబోయే 25 ఏళ్లలో భారత్ ఇస్లామిక్ రాజ్యంగా మారుతుంది అనే వివాదాస్పద డైలాగ్‌తో ఈ ట్రైలర్ ప్రారంభంకాగా.. ఈసారి దర్శకుడు కామాఖ్య నారాయణ్ సింగ్ కథను కేవలం కేరళకే పరిమితం చేయకుండా.. రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్నట్లు చెబుతున్న బలవంతపు మత మార్పిడిలు, లవ్ జిహాద్ వంటి అంశాలను ఇందులో చూపించారు. నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించిన ఈ చిత్రంలో గతంలో నటించిన అదా శర్మ స్థానంలో ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రలు పోషించారు. మత మార్పిడికి నిరాకరించిన యువతులను చిత్రహింసలకు గురిచేయడం, బలవంతంగా గొడ్డు మాంసం తినిపించడం వంటి కఠినమైన దృశ్యాలను మేకర్స్ ఈ ట్రైలర్‌లో పొందుపరిచారు.

# గ్లోబల్ స్టార్ కాబోతున్న ప్రియమణి!



టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కు వెళ్లిన ప్రియమణి... పలు వెబ్ సిరీస్ లలో కూడా నటిస్తూ బిజీగా ఉంటోంది. ఇప్పుడు హాలీవుడ్ మూవీలో నటించేందుకు సిద్ధమవుతోంది. ఇండో-అమెరికన్ చిత్రంలో ప్రియమణి ప్రధాన పాత్రకు ఎంపికయింది. బాలీవుడ్ నటుడు మోహిత్ రైనాతో కలిసి ఆమె ఈ అంతర్జాతీయ చిత్రంలో నటించబోతోంది.హర్ష్ మహదేశ్వర్ దర్శకత్వం వహించనున్న ఈ సినిమాను అమెరికాకు చెందిన రెడ్ బైసన్ ప్రొడక్షన్స్, ముంబైలోని అజూర్ ఎంటర్టైన్మెంట్ సంయుక్తంగా నిర్మించనున్నాయి. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా నిర్మాణ సంస్థలు అధికారికంగా ప్రకటించాయి.భారతీయ, అమెరికా సంస్కృతుల కలయికతో, ఒక వలస కుటుంబం ఎదుర్కొనే భావోద్వేగపూరిత ప్రయాణమే ఈ సినిమా కథాంశం. హాలీవుడ్ సూపర్ హిట్ సినిమాలకు పనిచేసిన అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు ఈ ప్రాజెక్ట్ కోసం పనిచేస్తుండటం గమనార్హం. ఈ సినిమా షూటింగ్ ఏప్రిల్ లో ప్రారంభం కానుంది.

# నువ్వే నా సపోర్ట్ సిస్టమ్... అర్ధాంగి సురేఖపై చిరంజీవి ఆసక్తికర పోస్ట్

మెగాస్టార్ చిరంజీవి తన భార్య సురేఖ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో ఒక హృద్యమైన పోస్ట్ చేశారు. ఆమె తన జీవితంలో ఎంత ముఖ్యమైనదో వివరిస్తూ, కొన్ని అరుదైన ఫోటోలను పంచుకున్నారు. తమ కుటుంబాన్ని ప్రేమతో కలిపి ఉంచే కేంద్రకం సురేఖేనని ఆయన అభివర్ణించారు. ముఖ్యంగా అన్ని సమయాల్లో తన సపోర్ట్ సిస్టమ్ సురేఖేనని గర్వంగా తెలిపారు.

"నా ప్రతి అడుగులో నా వెంట నడిచిన నా ప్రియమైన సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు.

1980 ఫిబ్రవరి 20న మన వివాహం జరిగిన రోజు నుంచి నువ్వే నాకు అతిపెద్ద బలం. ఈ రోజు (ఫిబ్రవరి 18) నీ పుట్టినరోజు, అలాగే మరికొద్ది రోజుల్లో రాబోతున్న మన పెళ్లి రోజును జరుపుకుంటున్న ఈ సమయంలో నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది.మా కుటుంబానికి నువ్వే కేంద్రకం. అందరినీ ప్రేమతో కలిపి ఉంచే శక్తివి నువ్వు. నా కుటుంబ సభ్యులను నీ సొంతవాళ్లుగా భావించావు, ప్రతి క్షణం వారికి అండగా నిలబడ్డావు. మా అమ్మానాన్నలు నిన్ను ఎంతగానో ప్రేమించినట్టే, నువ్వు కూడా వారికి నిజమైన కూతురివి అయ్యావు.నా విజయం వెనుక రహస్యం ఏంటని ఎవరైనా నన్ను అడిగితే, అది నా ప్రతిభో, కష్టమో కాదు, "అది నువ్వే" అని చెబుతాను. ఎందుకంటే, నువ్వు అన్ని బాధ్యతలను మౌనంగా మోయడం వల్లే నేను నా వృత్తి మీద పూర్తిగా దృష్టి పెట్టగలిగాను.ప్రతి కష్టంలో, ప్రతి వేడుకలో మనందరినీ కలిపి ఉంచేది నువ్వే. నువ్వు కేవలం నా భార్యవి మాత్రమే కాదు, నా బలం, నా సపోర్ట్ సిస్టమ్, నా శాంతి. నీ పుట్టినరోజున, మన పెళ్లిరోజు దగ్గర పడుతున్న సందర్భంగా మనస్ఫూర్తిగా ఒకటి చెప్పాలనుకుంటున్నాను - ఈ రోజు నేను ఇలా ఉన్నానంటే దానికి కారణం నువ్వే. ఎప్పటికీ ప్రేమతో..." అంటూ చిరంజీవి ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా కొన్ని ఆసక్తికర ఫొటోలను కూడా పంచుకున్నారు.



# రుక్మిణీ బాలీవుడ్ లో బ్యాక్ టూ బ్యాక్!



రుక్మిణీ వసంత్ సౌత్ ఇండస్ట్రీలో మారుమ్రోగుతోన్న పేరు ఇది. -కాంతార చాప్టర్ వన్- లో కనకవతి పాత్రతో అమ్మడు ఊహించని రేంజ్ లో కనెక్ట్ అయింది. అందం, అభినయంతో తెలుగు ఆడియన్స్ కు మరింత దగ్గరైంది. అంతేనా వరుసగా పాన్ ఇండియా చిత్రాలకు కమిట్ అవుతూ అంతకంతకు సంచలనం అవుతోంది. రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తోన్న -టాక్సిక్- లో అమ్మడు కీలక పాత్ర పోషిస్తోంది. అలాగే యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తోన్న మరో పాన్ ఇండియా చిత్రం -డ్రాగన్- లోనూ ఛాన్స్ అందుకుంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తోన్నఈ యాక్షన్ థ్రిల్లర్ పై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో చెప్పాల్సిన పనిలేదు. మరిన్ని కొత్త ప్రాజెక్ట్ లు అందుకుంటుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. టాలీవుడ్ సీనియర్ హీరోలకు అమ్మడు పర్ఫెక్ట్ ఛాయిస్ గా నెట్టింట వైరల్ అవుతోంది. తెలుగులో ఒక్క సినిమా కూడా చేయకుండా ఓరేంజ్ లో పాపులారిటీ సంపాదించింది. స్ట్రెయిట్ చిత్రంతో హిట్ అందుకుంటే రెట్టింపు క్రేజ్ తో దూసుకుపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదే ఊపులో రుక్మిణీ బాలీవుడ్ ఎంట్రీకి రెడీ అవుతోంది. కార్తీక్ ఆర్యన్ హీరోగా -కిల్- ఫేం నిఖిల్ నగేష్ ఓ చిత్రం తెరకెక్కించడానికి రెడీ అవుతున్నారు. ఇందులో కార్తీక్ కి జోడీగా రుక్మిణీ వసంత్ ను తీసు కుంటున్నట్లు వార్తలొస్తున్నాయి.ఇదొక ఇంటెన్స్ యాక్షన్ రొమాంటిక్ డ్రామాగా రూపొందుతుంది. టి సిరీస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. వాస్తవానికి ఇదే చిత్రంలో హీరోయిన్ గా అలియాభట్ ను తీసుకోవాలనుకున్నారు. ఆమె తో డిస్కషన్ కూడా జరిగింది. కానీ అలియా బిజీ షెడ్యూల్ కారణంగా నో చెప్పింది. దీంతో బాలీవుడ్ హీరోయిన్లు అందర్నీ పక్కన బెట్టి సౌత్ భామ వైపు చూసారు. అలా రుక్మిణికి ఛాన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. అంతేనే ఈ ప్రాజెక్ట్ ప్రపోజల్ దశలో ఉండగానే -ప్రళయ్- ఓ జోంబీ చిత్రంలోనూ ఛాన్స్ అందుకుందనే వార్త వైరల్ గా మారింది. రణ వీర్ సింగ్ కథానాయకుడిగా జై మెహతా దర్శకత్వంలో ఈ చిత్రానికి సంబంధించి ప్రణాళిక సిద్ధమవుతోంది. ఇందులోనూ హీరోయిన్ గా రుక్మిణీ వసంత్ అయితే బాగుంటుందని భావిస్తున్నారుట. ఈ ఛాన్స్ గనుక రుక్మిణీ అందుకోగలిగితే అమ్మడి కెరీర్ కు మరో టర్నింగ్ పాయింట్ గా నిలుస్తుంది. ప్రస్తుతం బాలీవుడ్ హీరోల్లో రణవీర్ సింగ్ టాప్ లో కొనసాగుతున్నాడు. -ధురంధర్- విజయంతో అతడి రేంజ్ రెట్టింపు అయిన క్రమంలో అతడితో నటిం చడానికి ఎంతో మంది బాలీవుడ్ భామలు పోటీ పడుతున్నారు. ఇందులో సీనియర్ భామలు కూడా ఉన్నారు. వారెవరికీ రాని గొప్ప అవకాశం రుక్మిణీ వసంత్ కి వస్తున్నట్లే.



# నిర్మాతకు విలువ లేదు

## ప్రస్తుతం నిర్మాతల పరిస్థితిపై దిల్ రాజు ఆసక్తికర వ్యాఖ్యలు

నిర్మాతకు ఈరోజుల్లో విలువ లేదని ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు అన్నారు. నిర్మాత అంటే 'ఇచ్చేవాడు' అని, కానీ ఇప్పుడు ఇచ్చిన వారిని శాసించే స్థాయిలో పరిశ్రమ ఉందని అన్నారు. సీనియర్ ప్రొడ్యూసర్ అట్లూరి పూర్ణచంద్రరావుకు సంబంధించి ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తాను చిత్ర పరిశ్రమలోకి వచ్చిన తర్వాత పూర్ణచంద్రరావు కొన్ని సినిమాలనే నిర్మించారని అన్నారు.తన 'దిల్' చిత్రాన్ని హిందీలో తీస్తానని, హక్కుల గురించి పూర్ణచంద్రరావు తనను అడిగారని గుర్తు చేసుకున్నారు. ఆయన నిర్మిస్తానంటే హక్కులు ఉచితంగా ఇస్తానని చెప్పానని తెలిపారు. 87 చిత్రాలను నిర్మించిన అట్లూరి సమర్పణలో తాను ఒక సినిమాను నిర్మిస్తానని ప్రకటించారు. విలువలతో కూడిన చిత్రాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com